సాక్షి 24|7

నాగర్‌కర్నూల్ ఆదివారం 27-8-2017

నేటి వీకెండ్‌లో..





వారంరోజుల్లో స్పష్టత

ప్రీపెయిడ్ మీటర్లపై మా శాఖలో చర్చలు జరుగుతున్నాయి. పలు విద్యుత్ సంస్థలు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి. జిల్లాలో క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి వివరాలు సేకరించారు. మరో వారం రోజుల్లో ఉన్నతాధికారుల నుంచి స్పష్టత వచ్చే అవకాశముంది.


– బుచ్చన్న, ఈఆర్వో, నాగర్‌కర్నూల్

* విద్యుత్‌శాఖకు తప్పనున్న బకాయిల బెడద
* మరో వారంలో నిర్ణయం

ప్రీపెయిడ్ కరెంట్!?

త్వరలో అందుబాటులోకి రానున్న ప్రత్యేక మీటర్లు

– నాగర్‌కర్నూల్ టౌన్



2లో

గణనాథుడికి 'భారీ' లడ్డు

మండలం ఏర్పడినందుకు సమర్పించిన భక్తుడు

పదర(అచ్చంపేట): నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రానికి చెందిన ఓ భక్తుడు గణనాథుడికి 101 కిలోల లడ్డూ సమర్పించారు. పదర గతంలో అమ్రాబాద్ మండలంలో కలిసి ఉండేది. అయితే, పదర ప్రత్యేక మండలంగా ఏర్పడాలని గత ఏడాది ఏఆర్.యాదవ్ మొక్కుకోగా ప్రభుత్వం మండలాల పునర్విభజనలో భాగంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసింది. దీంతో ఈసారి స్థానికంగా ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద యాదవ్ 101 కిలోల లడ్డూను సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.


101 కేజీల లడ్డూతో ఏఆర్.యాదవ్

ఎంపీ కవితకు వినతి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: రాష్ట్రంలో విద్యార్థుల అభ్యున్నతి కోసం విజువల్ విద్య, విజ్ఞానం, వినోదం కోసం పార్కులను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ శనివారం నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవితకు జిల్లా కేంద్రానికి చెందిన బస్వోజు దేవేంద్రచారి వినతపత్రం అందజేశారు. విద్యావిధానంలో మార్పులు, చేర్పులు చేయడంలో భాగంగా ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ కవితను కలిసి తనవంతుగా సూచనలు చేశారు.


వినతిపత్రం అందజేస్తున్న దేవేంద్రచారి

నగదు తీసుకుని..

నకిలీ విత్తనాలిస్తారా..?


దుకాణ యజమానితో గొడవ పడుతున్న పత్తి రైతులు

- పంట ఏపుగా పెరిగినా కాయలు కాస్తలేవ్
- ఫర్టిలైజర్ దుకాణ యజమానితో గొడవకు దిగిన పత్తి రైతులు

అచ్చంపేట రూరల్: మమ్ముల్ని ఇంకెంతకాలం మోసం చేస్తరు.. ఉద్దెర కాదని నగదు తీసుకుని నకిలీ విత్తనాలిస్తారా.. పంట ఏపుగా పెరిగినా కాయలు కాస్తలేవ్.. మా కష్టం పాయే.. డబ్బులు పాయే.. నష్టపరిహారం ఎవరిస్తారు.. అని బల్మూర్ మండలం బాణాలకు చెందిన రైతులు ఫర్టిలైజర్ దుకాణ యజమానితో వాదనకు దిగారు. బాణాలకు చెందిన రాజ్యానాయక్, సుక్యానాయక్‌తో పాటు మరికొంత మంది రైతులు పట్టణంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణంలో జూన్ 5, 16వ తేదీల్లో జాదు బిజీ, విజయ బిజీతో పాటు మరికొన్ని కంపెనీలకు చెందిన పత్తి విత్తనాలను కొనుగోలు చేశారు. ఒక్కో ప్యాకెట్‌కు రూ.800 చెల్లించి 5 బ్యాగులు తీసుకెళ్లి విత్తుకున్నారు. అలాగే అదేషాపులో పంటకు కావాల్సిన ఎరువులు కూడా తీసుకెళ్లారు. అయితే పంట ఏపుగా పెరిగినా కాయలు రాకపోవడం, కొన్నిచోట్ల పంట వాడిపోతుండటంతో రైతులు ఆందోళన చెంది మూడ్రోజులుగా మొక్కలను ఫర్టిలైజర్ దుకాణానికి తీసుకొచ్చి చూయించారు. యజమాని స్పందించకపోవడంతో శనివారం మరోసారి వచ్చి షాపు ఎదుట ఆందోళనకు దిగారు. విత్తనాలు, ఎరువులకు చేసిన కష్టానికి నష్టపరిహారం కట్టించాలని డిమాండ్ చేశారు.

ఈ విషయంపై ఫర్టిలైజర్ యజమాని బాలకృష్ణ వివరణ ఇస్తూ.. కలుపు మందు చేనుపై పడటం వల్లే వాడిపోయి ఉంటాయని తెలిపారు. కంపెనీ ప్రతినిధులను పంటలను పరిశీలించడానికి పంపిస్తామని, వారి సూచన మేరకు పంటలు యధాస్థితికి వచ్చేలా ఇతర మందులను అందిస్తామని తెలిపారు.

'బెల్ట్' తీస్తాం!

- గ్రామాల్లో బెల్టుషాపులపై పోలీసుల నజర్
- విచ్చలవిడి మద్యం విక్రయాలపై ఆరా
- ప్రత్యేక ప్రణాళికతో ముందుకు

నాగర్‌కర్నూల్ క్రైం: గ్రామాల్లో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ దుకాణాలపై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యేక ప్రణాళికతో దాడులకు సిద్ధమవుతోంది. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుండటంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుండటంతో పోలీసుశాఖ కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి నిర్ణయించింది.

1,500కు పైగానే బెల్ట్ దుకాణాలు

జిల్లావ్యాప్తంగా 1500లకు పైగానే బెల్ట్ దుకాణాలు కొనసాగుతున్నాయి. ఒక్కో బెల్ట్‌షాపులో రోజుకు రూ.2వేల నుంచి 10వేల వరకు మద్యం అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయంటే నమ్మశక్యం కాదు. ఈ లెక్కన నెలకు రూ.కోటి వరకు బెల్ట్‌షాపుల్లోనే అమ్మకాలు సాగుతున్నాయని స్పష్టమవుతోంది. ఎమ్మార్పీ రేటుపై ఒక్కో బాటిల్ మీద రూ.20 నుంచి రూ.30కి పైగానే దండుకుంటున్నారు. కొన్ని మండలాల్లోని అయితే బెల్ట్‌షాపులను ఏకంగా వేలం ద్వారా దక్కించుకుంటున్నారు. ఒక గ్రామంలో ఒకే మద్యం దుకాణం ఉండాలని తీర్మాణాలు సైతం చేస్తున్నారు. వేలంలో దుకాణాన్ని రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకు పాటపాడి దక్కించుకుంటూ మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. దీనిని బట్టి గ్రామాల్లో మద్యం దుకాణాల్లో బిజినెస్ ఏ మేరకు సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

మార్పు సాధ్యమే..

ఒకప్పుడు సారాతో మగ్గిన పల్లెలు నేడు మద్యంతో భర్తీ అవుతున్నాయి. మద్యంమత్తుకు బానిసలైన యువకులు పోకిరీలుగా మారి నేరాలకు పాల్పడుతున్నారు. ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వీటిని అరికట్టాలంటే బెల్టుషాపులను మూసివేయడం ఒక్కటే మార్గం. ఈ విషయాన్ని ఆలస్యంగాఐనా గుర్తించిన పోలీసుశాఖ ఆ దిశగా అడుగులు వేయడానికి ప్రయత్నిస్తోంది. అది సఫలీకృతమైన మార్పు సాధ్యమవుతుంది. మహిళాలోకం హర్షిస్తుంది.


తెలకపల్లి : ఆలేరులో బెల్ట్‌షాపు వేలంపాట (ఫైల్)

ఇబ్బంది కలిగిస్తే సహించం



గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణ వల్ల ఆకతాయిల ఆగడాలు అధికమయ్యాయి. దాన్ని దృష్టిలో ఉంచుకుని బెల్టుషాపులను లేకుండా చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా వినాయక చవితి ఉత్సవాల్లో విక్రయాలు అధికమవుతుంటాయి. ఎవరైనా తాగి మత్తులో ప్రజలను ఇబ్బంది కలిగిస్తే సహించేదిలేదు.

– చల్లా ప్రవీణ్‌కుమార్, డీఎస్పీ, నాగర్‌కర్నూల్

సామూహిక సెలవు మంజూరు చేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు ప్రవేశపెట్టిన సీపీఎస్ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 1న ఉద్యోగులు పెడుతున్న సామూహిక సెలవును మంజూరు చేయాలని డీఆర్వో మధుసూదన్ నాయక్‌కు కలెక్టరేట్ ఉద్యోగులు శనివారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో సీపీఎస్ వల్ల లక్షా 20వేల 571మంది ఉద్యోగులకు సామాజిక భద్రత లోపించిందని పేర్కొన్నారు. సీపీఎస్ అమల్లోకి వచ్చిన సెప్టెంబర్ 1వ తేదీన ఉద్యోగులందరూ కలిసి సామూహిక సెలవు పెట్టి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలనే ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని తెలిపారు. వినతించిన వారిలో మాచుపల్లి శేఖర్, సుజాత, రాఘవేందర్‌రావు, హిమబిందు, జయమ్మ, ఉన్నారు.


డీఆర్వోకు వినతిపత్రం ఇస్తున్న కలెక్టరేట్ ఉద్యోగులు

'కేసీఆర్‌కు హిట్లర్ బిరుదునివ్వాలి'

నాగర్‌కర్నూల్ రూరల్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతు అవార్డుకు బదులుగా తెలంగాణ హిట్లర్ అనే బిరుదు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు విమర్శించారు. శనివారం సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సుమారు 3500మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారిలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా ముఖ్యమంత్రి పరామర్శించలేదని, అటువంటి వ్యక్తికి రైతు అవార్డు రావడం బాధాకరమన్నారు. ధర్నాలు చేయకు నివ్వకుండా ఇందిరాపార్కు ధర్నా చౌక్‌ను ఎత్తివేయడం అన్యాయమన్నారు. వేసవి ఎండలో పనిచేసిన ఉపాధి కూలీలకు ఇంకా బిల్లులు అందలేదని, ఆ నిధులను మిషన్ కాకతీయకు మళ్లించారని విమర్శించారు.సమావేశంలో ఎన్.మధు, శ్రీనివాస్, లాలు, నవీన్ పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన సెర్ప్ సమ్మె

నాగర్‌కర్నూల్ రూరల్: ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 11వ రోజుకు చేరింది. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేసేవరకు పోరు కొనసాగుతుందని వారు డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ఇప్పుడిస్తున్న వేతనాలు సరిపోవడంలేదని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలివ్వాలన్నారు. సమ్మెలో ఉద్యోగులు పాండయ్య, స్వామి, సైదులు, మమత, శారద తదితరులు పాల్గొన్నారు.

ప్రీపెయిడ్ కరెంట్!?

నాగర్‌కర్నూల్ టౌన్: ట్రాన్స్‌కోశాఖ మొండి బకాయిల వసూళ్లకోసం నూతన పద్ధతులను అవలంభిస్తోంది. ప్రస్తుతం మొబైల్, టీవీ తదితర వాటికి ప్రీపెయిడ్ రీచార్జ్ పద్ధతి కొనసాగుతుండగా ట్రాన్స్‌కోశాఖ కూడా ప్రీపెయిడ్ మీటర్లను అమర్చేందుకు కసరత్తు చేస్తోంది. ఈ పద్ధతితో సత్ఫలితాలొస్తాయని గతంలో నిపుణుల కమిటీ సూచించింది. ఆ మేరకు అధికారులు ఇప్పుడిప్పుడే ఈ విధానాన్ని అమలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

అక్రమవిద్యుత్ నివారణకే..

గ్రామాల్లో అధికారులు ఎన్ని తనిఖీలు చేసినా కరెంటును చాలామంది అక్రమంగా వినియోగిస్తూనే ఉన్నారు. ఇంకొందరు వేలల్లో బకాయిలుపడి తప్పించుకునేందుకు ట్రాన్స్‌కోశాఖకు ముప్పుతిప్పలు పెడుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఈ సమస్యలను అదిగమించడానికి ట్రాన్స్‌కోశాఖ గతంలో డిజిటల్ మీటర్లను ప్రవేశపెట్టినా పూర్తిస్థాయిలో ఫలితాలు రాలేదు. దీంతో ఓ అడుగు ముందుకేసి త్వరలో ప్రీపెయిడ్ మీటర్లను అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది.

ఎంత వినియోగానికి అంత రీచార్జ్

వినియోగదారులు ముందస్తుగా ఎంత నగదు చెల్లిస్తే అంత మొత్తానికి విద్యుత్ సరఫరా చేసే విధంగా ప్రీపెయిడ్ మీటర్లను సెట్ చేస్తారు. ఇప్పటికే మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో అ క్కడి విద్యుత్ సంస్థలు ప్రీపెయిడ్ మీటర్లను వినియోగి స్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్ సంస్థ అధికారులు తెలంగాణలో కూడా ప్రవేశపెట్టడానికి ప్రీపెయిడ్ మీటర్ల తయారీదారులను సంప్రదించి డిస్కమ్‌లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. అం తా కుదిరితే మరో వారం రోజుల్లోపు అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని ట్రాన్స్‌కో వర్గాల ద్వారా తెలిసింది.

బకాయిలకు చెక్

జిల్లా పరిధిలో ఇప్పటి వరకు ఉన్న అన్ని కనెక్షన్లలో రూ.119.45 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటితోపాటు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో మరో వంద కోట్లకు పైగానే బకాయిలు ఉన్నాయి. వీటన్నింటినీ వసూలు చేసుకునేందుకు విద్యుత్ శాఖ అధికారులు నానా తంటాలు పడుతున్నారు. ఇబ్బడిముబ్బడిగా విద్యుత్ వినియోగాన్ని చేసి బిల్లులు కట్టకుండా వినియోగదారులు తప్పించుకు తిరుగుతున్నారు. కానీ అధికారులు మాత్రం క్షేత్ర స్థాయి సిబ్బందిని బిల్లులు వసూలు చేయాల్సిందేనని కచ్చితమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. భవిష్యత్‌లో ప్రీపెయిడ్ మీటర్లు అందుబాటులోకి వస్తే ఈ సమస్యలుండవు. రీచార్జ్ చేయించుకున్నంత వరకే విద్యుత్ సరఫరా అవుతుంది. ఆ తర్వాత ఆటోమెటిక్‌గా ఆగిపోతుంది. ప్రస్తుతం ఉన్న మీటర్ల స్థానంలో చిప్ సహాయంతో పనిచేసే మీటర్లను ఏర్పాటు చేస్తారు. దీనికి ఒక యూనిక్ ఐడీని కేటాయించి ఈ నంబర్‌కు రీచార్జ్ చేస్తే విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బ్యాలెన్స్ అయిపోగానే సరఫరా నిలిచిపోతుంది.

వేర్వేరుచోట్ల ముగ్గురి బలవన్మరణం

గోపాల్‌పేట (వనపర్తి): ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఓ వ్యక్తి బలవర్మరాణానికి పాల్పడ్డాడు. మండలంలోని ఏదుట్లకు చెందిన తోట సత్యం(45) కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మద్యం తాగవద్దని, తాగితే కడుపు నొప్పి ఎలా తగ్గుతుందని భార్య ప్రశ్నించింది. దీంతో శుక్రవారం రాత్రి భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ చోటు చేసుకుంది. మనస్తాపానికి గురైన సత్యం తెల్లవారుజామున ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. మంటలకు తాళలేక కేకలు వేయడంతో గమనించిన భార్య శాంతమ్మ, తల్లి అనసూయ, కొడుకు శివ మంటలు ఆర్పి 108లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. భార్య శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని వనపర్తి ఏరియా ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులుగౌడ్ తెలిపారు.

ఏ.బూడిదపాడులో మరో యువకుడు..

శాంతినగర్ (అలంపూర్): అనారోగ్య సమస్యలతో ఓ యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన శాంతినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మానవపాడు మండలం ఏబూడిదపాడులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోయ మద్దిలేటి(18) తలనొప్పి భరించలేక శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో పురుగు మందు తాగాడు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా సాయంత్రం మృతిచెందాడు. పురుగు మందు తాగే సమయంలో తన చావుకు ఎవరూ కారణం కాదని సూసైడ్‌నోట్ రాసినట్లు పోలీసులు తెలిపారు. తల్లి తిక్కమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శాంతినగర్ పోలీసులు తెలిపారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య..

మద్దూరు (నారాయణపేట): తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో బాధన తట్టుకోలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని పల్లెర్లలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసరావు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సవారీ కన్కప్ప తన కూతురైన రాములమ్మ(26)ను ఇదే గ్రామానికి చెందిన అముదాని కిష్టప్పకు ఇచ్చి వివాహం చేశారు. వారికి ముగ్గరు మగపిల్లలు ఉన్నారు. వీరి బాగోగులు చూసుకునే సవారీ కిష్టప్ప గత ఆరు నెలల కిందట ఆటో ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో అప్పటి నుంచి రాములమ్మ మతిస్థిమితం లేకుండా ప్రవర్తించేది. శుక్రవారం భర్త కిష్టప్ప ఇంట్లో లేని సమయంలో ఇంటిపైకప్పు వాట్లకు చీరతో ఉరి వేసుకొని మృతిచెందింది. రాములమ్మ అన్న సవారీ ఎల్లప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పేట ఆస్పత్రికి తరలించారు.

విఘ్నేశ్వరా.. ఏమిటీ ఘోరం?

విద్యుదాఘాతంతో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

- జొన్నకంకుల కోసం వెళ్లి ప్రమాదం
- తప్పించుకున్న మరో విద్యార్థి
- యమపాశాలుగా మారిన విద్యుత్ తీగలు
- వినాయక చవితి పర్వదినాన వనపర్తిలో విషాదకర ఘటన



కుటుంబీకులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి తదితరులు



మృతిచెందిన కిశోర్, శ్రీకాంత్

వనపర్తిర రూరల్: వినాయక చవితి పర్వదినాన విషాదం చోటుచేసుకుంది. విఘ్నాధిపతి పూజ కోసం జొన్న కంకులు తీసుకురావడానికి వెళ్లిన ఇద్దరు విద్యార్థుల పాలిట.. విద్యుత్ తీగలే యమపాశాలయ్యాయి.. విఘ్నాలు తొలగించే చవితి నాడు.. ఆ విద్యార్థుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ హృదయవిదారక సంఘటన శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురంలో చోటుచేసుకుంది..

ఒకరి వెనక మరొకరు..

వినాయక చవితి వచ్చిందంటే విద్యార్థులు, యువతకు ఎంతో సంతోషం. ఎలాగైనా వారు ప్రతిష్టించిన మండపాలను అందంగా అలంకరించడానికి జిల్లాకేంద్రంలోని 18వ వార్డు శాంతినగర్‌కు చెందిన కిశోర్(19), శ్రీకాంత్(17), గణేష్ ఆటోలో సమీపంలోని శ్రీనివాసపురం గ్రామ సమీపంలో పొలంలో ఉన్న గరిక, జొన్న, మొక్కజొన్న కంకులు, ఇతర అడవిలో పూచే పూల కోసం కిరాయికి ఆటో తీసుకుని వెళ్లారు. ఆటోడ్రైవర్ రోడ్డుపై తన ఆటోతో ఉండగా.. ముగ్గురు పొలాల్లోకి వెళ్లారు. వీరిలో గణేష్ గరిక కోస్తుండగా కిశోర్, శ్రీకాంత్‌లు కొంతదూరంలో ఉన్న జొన్న కంకులను తెంచుకునేందుకు వెళ్లారు. అయితే రైతు తన పంటను పందుల బెడద నుంచి కాపాడుకునేందుకు పంట చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేశాడు. వీటిని గుర్తించని ఆ విద్యార్థులు ముందుకు వెళ్లి ఒకరికి తెలియకుండానే మరొకరు విద్యుత్ తీగలకు తగిలి కిందపడిపోయారు.

ఉత్సవాలు రద్దు..

చిన్నప్పటి నుంచి కాలనీతోపాటు పట్టణంలో వినాయకులను ఎంతో అందంగా అలంకరించి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం చూసి ప్రేరేపితులైన వారు స్నేహితులతో కలిసి గత తొమ్మిదేళ్లుగా కాలనీలో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అనుకోని రీతిలో విద్యుఘాదాతానికి గురై మృతి చెందడంతో వారి మిత్రబృందం ఈసారి ఉత్సవాలను వాయిదా వేసుకున్నారు. చేసుకున్న ఏర్పాట్లను తొలగించారు.

ఎంతకూ తిరిగి రాకపోవడంతో..

సమీపంలో ఉన్న పొలం యజమాని.. గరిక కోస్తున్న మరో మిత్రుడు ఎవరూ వీరిని గుర్తించలేదు. జొన్నకంకుల కోసం వెళ్లిన ఇద్దరు మిత్రులు ఎంత సేపటికి తిరిగి రాకపోవడంతో గణేష్ వారిని అనుసరిస్తూ వెళ్లాడు. సమీపంలోనే స్నేహితులిద్దరూ విఘతజీవుల్లాగా పడి ఉండడం చూసి చలించిపోయాడు. వెంటనే జిల్లా కేంద్రానికి చేరుకొని కిశోర్, శ్రీకాంత్‌ల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు కుటుంబ సభ్యులు, బంధువులు, కాలనీవాసులు పెద్దఎత్తున ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే విద్యుదాఘాతంలో ఇద్దరు విద్యార్థులు చనిపోయిన సంగతి సమీప పొలంలో పనులు చేసుకుంటున్న రైతులకు తెలియలేదు. అక్కడికి చేరుకున్న కుటుంబీకులు, బంధువులు వెళ్లినా తీగలకు విద్యుత్ సరఫరా ఇంకా ఉండడంతో పోలీసులు, విద్యుత్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా.. వారు వచ్చి సరఫరాను తొలగించారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డితో పాటు జెడ్పీటీసీ, గ్రామ సర్పంచ్, పలు పార్టీల నాయకులు పరిశీలించారు. సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రూరల్, పట్టణ ఎస్ఐలు అక్కడకు చేరుకొని వివరాలు సేకరించారు. తహసీల్దార్ రాజేందర్‌గౌడ్, ఆర్ఐ అశోక్, వీఆర్ఓ ఉమాదేవి ఘటనకు గల కారణాలు తెలుసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాలను జిల్లా ఆస్పత్రికి ఆటోలో తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించగా.. శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి మృతిచెందిన ఇద్దరి విద్యార్థుల అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందించారని జెడ్పీటీసీ వెంకటయ్యయాదవ్ తెలిపారు.

మిన్నంటిన రోదనలు..

కిశోర్, శ్రీకాంత్‌ల తల్లులిద్దరూ లక్ష్మి, శాంతమ్మలు జిల్లాకేంద్రంలోని మార్కెట్ యార్డులో చేట కూలీలుగా పనిచేస్తున్నారు. వారి తండ్రులు బుడ్డన్న, వెంకటయ్య సైతం కూలీ పనులు చేస్తారు. ఎంతో కష్టపడి కిశోర్‌ను ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదివిస్తున్నారు. శ్రీకాంత్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. కిశోర్ ఇంట్లో పెద్దవాడు కాగా ఒక తమ్ముడు ఉన్నారు. శ్రీకాంత్ మాత్రం ఒక్కగానొక కొడుకు. ఇద్దరి మరణ వార్తను తెలుసుకొన్న తల్లిదండ్రులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని గుండెలవిసేలా రోదించారు.

రైతుపై కేసు నమోదు..


విద్యుదాఘాతంలో మృతిచెందిన కిశోర్, శ్రీకాంత్‌ల మృతిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని తల్లులు లక్ష్మి, శాంతమ్మల ఫిర్యాదు మేరకు పొలం రైతు బాలస్వామిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ మచ్చేందర్‌రెడ్డి శనివారం తెలిపారు. పొలంలో ఎలాంటి అనుమతి లేకుండా విద్యుత్ సరఫరాతో తీగలు ఏర్పాటు చేయడంతో ఆ ఇద్దరు మృతిచెందారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

విద్యుదాఘాతంతో రైతుకు గాయాలు

గోపాల్‌పేట: మండలంలోని ఏదులకు చెందిన రవీందర్ శుక్రవారం తన వ్యవసాయ పొలం దగ్గర విద్యుత్ సరఫరా లేకపోవడంతో పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ఏబీ స్విచ్ బ్లేడ్స్ కర్ర సహాయంతో సరిచేస్తుండగా షాక్‌కు గురయ్యాడు. పక్క పొలాల రైతులు వనపర్తి ఆస్పత్రికి తరలించగా.. వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారు. ప్రస్తుతం కర్నూలులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విద్యుత్ అధికారులు పట్టించుకోపోవడంతో రైతులే సరిచేసుకునే క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురవుతున్నారని సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు.

బోరుమోటారు ఆన్ చేస్తుండగా..

మరికల్ (నారాయణపేట): విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృత్యువాత పడ్డాడు. మండలంలోని కన్మనూర్‌కు చెందిన వెంకటయ్యగౌడ్, వెంకటమ్మలకు కుమారుడు, కూతురు ఉన్నారు. తల్లిదండ్రులు కూలీ పనులు చేసి కుమారుడి, కూతురు పెళ్లి చేశారు. ఈ క్రమంలో శ్రీనివాస్‌గౌడ్ గ్రామంలోనే మెడికల్ దుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడేళ్ల కిందట తల్లి వెంకటమ్మకు పక్షవాతం రావడంతో మంచానపడింది. ఇదిలా ఉండగానే ఏడాది కిందట తండ్రి వెంకటయ్యగౌడ్‌కు గుండె జబ్బు రావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించారు. ఈ క్రమంలో అమ్మానాన్నల ఆరోగ్యం కుదటపడాలని శ్రీనివాస్‌గౌడ్(35) కుటుంబ సభ్యులతో గురువారం మంత్రాలయానికి వెళ్లి రాఘవేంద్రస్వామి దర్శించుకుని వచ్చారు. ఉదయం ఇంటి ఎదుట ఉన్న నీటి కుళాయికి మోటార్ పెట్టగా.. నీళ్లు రాకపోవడంతో మరమ్మతు చేస్తుండగా అకస్మాత్తుగా కరెంట్ సరఫరా అయ్యి శ్రీనివాస్‌గౌడ్ అక్కడికక్కడే మృతిచెందాడు. కళ్లెదుటే భర్త మరణం తట్టుకోలేక భార్య లావణ్య అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. గ్రామస్తులు ఆమెను వెంటనే ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాస్‌గౌడ్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రెడ్యానాయక్ తెలిపారు.



శ్రీనివాస్‌గౌడ్ మృతదేహం

పొలాల్లోకి దూసుకెళ్లిన ప్రైవేట్ స్కూల్ బస్సు

గోపాల్‌పేట (వనపర్తి): తండా నుంచి 40 మంది విద్యార్థులతో బయలుదేరిన ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటన శుక్రవారం రేవల్లి మండలం తల్పునూరులో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రేవల్లి మండలం తల్పునూరు గ్రామ పంచాయతీ తల్పునూరు తండా నుంచి సుమారు 40 మంది విద్యార్థులు తూడుకుర్తిలోని ప్రజ్ఞ కాన్సెప్ట్ స్కూల్ వెళ్తున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మట్టి రోడ్డు పూర్తిగా బురదమయైంది. ఈ క్రమంలో శనివారం ఉదయం తండా నుంచి 40 మంది విద్యార్థులతో వెళ్తున్న బస్సు తండా సమీపంలో బురదలో కురుకుపోయి రోడ్డు పక్కకు పొలంలోకి దూసుకుపోయింది. బస్సు ఓ పక్కకు ఒరిగిపోవడంతో ఒక్కసారిగా పిల్లలు ఒకరిపై ఒకరు పడిపోయారు. పల్టీ పడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేది. ఎవరికి ఎలాంటి గాయాలు కాకుండా విద్యార్థులు క్షేమంగా బయటపడ్డారు. విషయం తెలియడంతో పిల్లల తల్లిదండ్రులు చేరుకుని పిల్లలను కిందకి దింపారు. అందరి సహాయంతో బురద ఇరుక్కున్న బస్సును బయటికి లాగారు. పిల్లలతో బస్సును తీసుకెళ్లడం కష్టమని భావించి ఖాళీ బస్సును మాత్రం తీసుకెళ్లారు. పిల్లలంతా తమ బ్యాగులు, టిఫిన్లతో తండాకు వెనుదిరిగారు. తండాలో ప్రభుత్వ పాఠశాల నడిపితే ప్రైవేటు పాఠశాలకు ఎందుకు పంపిస్తామని తల్లిదండ్రులు వాపోయారు.



బస్సును బయటికి నెడుతున్న తండావాసులు

పంచాయతీలు బలోపేతం కావాలి

● కేంద్ర బృందం సభ్యులు ప్రదీప్‌శర్మ, డాక్టర్‌మిశ్రా



మురుగుకాల్వ పనులపై ఏఈతో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

దేవరకద్ర: కేంద్రం నిధులతో పంచాయతీలు బలోపేతం కావాలని కేంద్ర బృందం సభ్యులు ప్రదీప్‌శర్మ, డాక్టర్‌మిశ్రా కోరారు. శనివారం కేంద్రం బృందం సభ్యులు మండల కేంద్రంలో పర్యటించారు. 14వ ఆర్థిక సంఘం కింద చేపట్టిన పనులపై ఆరా తీశారు. ముందుగా దేవరకద్ర మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. 14వ ఆర్థిక సంఘం నిధులపై గ్రామసభలు నిర్వహించారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలో చాలా తక్కువ మంది హాజరైనట్లు రిజిష్టర్‌లో చేసిన సంతకాలను గుర్తించింది. ప్రజాసమస్యలను గ్రామసభల్లో చర్చించి వారికి అవసరమైన పనులు చేపట్టాలన్నారు. గ్రామంలో నిర్మించిన మినీ వాటర్ ట్యాంకు, మురుగుకాల్వలు, రోడ్డుశ్లాబ్‌ను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలు, సమస్యలు తెలుసుకుని అందుకు అనుగుణంగా తీర్మానాలు చేసి పనులు చేపట్టాలన్నారు. కేంద్రం ఇస్తున్న గ్రాంట్స్ గ్రామస్థాయిలో ఎలా వినియోగిస్తున్నారో తెలుసుకోడానికే పర్యటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు తఖ్దీర్‌ఖాన్, చంద్రశేఖర్, ఈఓపీఆర్డీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈలు కీర్తి, కురుమూర్తి, సర్పంచ్ శోభ, ఈఓ సుదర్శన్ పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

రాజాపూర్(జడ్చర్ల): మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామాన్ని శనివారం కేంద్ర సీఆర్‌ఎం బృందం సభ్యులు సందర్శించారు. గ్రామంలో 14ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు పరిశీలించారు. సోమ్లాతండాలో వేసిన బోరు పైప్‌లైన్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బృదంలో సభ్యులు డాక్టర్ మిశ్రా, డాక్టర్ గౌసత్‌ఖాన్, డాక్టర్ ప్రదూస్‌శర్మ, రాష్ట్ర పీఆర్ అసిస్టెంట్ కమిషనర్ సుబ్రమణ్యం, కిషన్ సింగ్, సురేష్‌కుమార్‌తోపాటు డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ జీవన్‌రెడ్డి, ఈఓపీఆర్‌డీ ధనుంజయ్ ఉన్నారు.

గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి రాజేందర్



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి రాజేందర్

పాలమూరు: ఉమ్మడి జిల్లాలో వైద్యఆరోగ్య శాఖలో పని చేస్తున్న గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్రస్థాయి అధికారులు, వైద్యాఆరోగ్య శాఖ మంత్రితో చర్చించి వెంటనే పరిష్కారిస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి రాజేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌ఓలో శనివారం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి జిల్లాల గెజిటెడ్ అధికారుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. గెజిటెడ్ అధికారులను మండలస్థాయి నుంచి డివిజన్‌స్థాయిలో పనిచేసేలా ఏర్పాటు చేయాలని.. దీనివల్ల వారి సేవలను పైస్థాయిలో సంపూర్ణంగా వినియోగించుకోవచ్చన్నారు. అనంతరం టీజీఓ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని గెజిటెడ్ అధికారుల సంఘం వ్యతిరేఖిస్తుందన్నారు. అంతకుముందు ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన వారికి సభత్వం ఇచ్చారు. అనంతరం ఉత్తమ అవార్డు పొందిన డీఎంహెచ్ఓ హరీష్‌చంద్రారెడ్డిని సన్మానించారు. జిల్లా ప్రభుత్వ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రాంకిషన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో టీజీఓ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణగౌడు, జిల్లా వైద్యారోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవిశంకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలు ప్రారంభం

నాగర్‌కర్నూల్‌టౌన్: విద్యార్థులు తమ జీవితాలను తీర్చిదిద్దుకునే క్రమంలో ఎవరి జీవితాలను వారే శిల్పులుగా వ్యవహరించాలని నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఈ.శ్రీధర్ అన్నారు. శనివారం బిజినేపల్లి మండలం వట్టెం నవోదయ విద్యాలయంలో జాతీయ స్థాయి తైక్వాండో పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అండర్-14, 17 పోటీలకు కేరళ, కర్ణాటక, ఆంధ్రా, తెలంగాణ, యానాం, పుదుచ్చేరి ఆరు రాష్ట్రాల నుంచి 200మంది విద్యార్థులు పాల్గొననున్నారు. మూడు రోజులపాటు జరగనున్నాయి.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

కల్వకుర్తిరూరల్: మార్చాల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు నిర్మల, మహేష్ రాష్ట్రస్థాయి త్రోబాల్‌కు ఎంపికయ్యారు. 22న ఉమ్మడి జిల్లాల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలికలు, బాలు ర విభాగంలో త్రోబాల్ ఎంపికలు నిర్వహించారు. అండర్-14 బాలికలలో నిర్మల, బాలురలో మహేష్ ఎంపికయ్యారు. శని వారం జీహెచ్‌ఎం వివేకానందస్వామి, పీఈటీ రవికుమార్‌గౌడ్, సర్పంచ్ కృష్ణయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ ఎల్లమ్మ అభినందించారు.

నవాబుపేట(జడ్చర్ల): కూచూర్ పాఠశాల విద్యార్థి వినయ్‌దీప్ సాఫ్ట్‌బాల్ రాష్ట్ర విన్నర్ టీంకు ఎంపికాయ్యడు. 19నుంచి 23వరకు వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్స్ జట్టులో పాల్గొని ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర జట్టుకు ఎంపికై ఛాంపియన్ టీంలో స్థానం పొందాడు. ఎంఈఓ అనంతప్ప, ఎంపీటీసీ మౌనిక, సర్పంచ్ రాజమణి, పీఈటీ శ్రీనివాస్ అభినందించారు.

జూరాలకు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

ధరూరు(గద్వాల): జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లోలు కొనసాగుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. శనివారం ప్రాజెక్టుకు 1446 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా జూరాల ఆయకట్టుకు ఎడమ కాల్వ ద్వారా 1,190, కుడి కాల్వ ద్వారా 824 క్యూసెక్కులతోపాటు సమాంతర కాల్వ ద్వారా 45 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 2152 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.97 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఆలమట్టి ప్రాజెక్టు నీటిమట్టం 129.72 టీఎంసీలు కాగా ప్రస్తుతం 121.92 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టుకు 6871 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా కాల్వల ద్వారా 1003 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 37.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం 33.99 టీఎంసీలు నిల్వ ఉంది. ఈ ప్రాజెక్టుకు 12,968 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 957 క్యూసెక్కుల నీరు ఆవుట్‌ఫ్లో ఉందని అధికారులు తెలిపారు.

'ప్రజావిశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం'



మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్

మక్తల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజావిశ్వాసం కోల్పోయిందని ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కుటుంబపాలన సాగుతుందని.. ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదన్నారు. సిరిసిల్ల, సిద్ధిపేట, నిజామాబాద్ జిల్లాలో అభివృద్ధి చేయడమే తప్పా.. మిగితా జిల్లాలలో అభివృద్ధి మరిచారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజార్టీ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలు పద్మాజారెడ్డి, రాష్ట్ర మహాసంపర్క్ అభియాన్ కొండయ్య, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కర్నిస్వామి, జిల్లా కార్యదర్శి నరేందర్‌సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

యువతి అదృశ్యం : కేసు నమోదు



నదియాబేగం

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన పట్టణంలోని అర బ్‌గల్లీలో ఈ నెల 24న చోటుచేసుకుంది. శనివారం ఉదయం యువతి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పురు షోత్తం తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన షేక్ నదియాబేగం(22) స్థానికంగా డిగ్రీ పూర్తి చేసుకుంది. ఈ నెల 24న ఉదయం టైలర్ వద్దకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు అక్కడక్కడా వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో శనివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాయచూర్‌కు చెందిన ఎస్‌కే మహబూబ్‌పాషా అనే దగ్గరి బంధువుతో చనువుగా ఉండేదని, తాను కూడా ఈ నెల 24 నుంచి కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మద్యం చోరీపై కేసు నమోదు

తిమ్మాజీపేట: మండల కేంద్రంలోని ఐఎంఎల్ డిపో వద్ద ఆగి ఉన్న లారీ నుంచి ఐదు మద్యం కాటన్లు చోరీకి గురయ్యాయి. ఈ నెల 23న రంగాపూర్ నుంచి ఓసీ కాటన్లతో వచ్చిన లారీ డిపో ముందు ఆగి ఉండగా అందులో నుంచి ఐదు మద్యం కాటన్లు చోరీకి గురయ్యాయి. లారీ డ్రైవర్ చాంద్‌పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ నారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

తిమ్మాజీపేట: మండలంలోని గొరిట సమీపంలో ఈ నెల 24న జరిగిన రోడ్డు ప్రమాదంలో పెంటయ్య అనే వ్యక్తికి గాయాలయ్యాయి. గొరిట నుంచి తమ కుమారుడితో కలిసి చేగుంటకు వెళ్తుండగా చేగుంట నుంచి గొరిట వైపు ద్విచక్రవాహనంపై వస్తున్న ఎర్రగొల్ల మల్లేష్ ఢీకొట్టడంతో చెవి వద్ద తీవ్ర గాయమైంది. పెంటయ్య భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ అశోక్‌రావు తెలిపారు.

జ్ఞానోదయం కలిగించాలని వినతి



వినాయకుడికి వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

తాడూరు: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చే లా కేసీఆర్ ప్రభుత్వానికి జ్ఞానోదయంకలిగించాలని మండలంలోని అంతారంలో శనివారం వినాయకుడికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారం కోసం దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి వంటి ఎన్నో హామీలిచ్చి విస్మరించిన సీఎంకు వినాయకుడు జ్ఞానోదయం కలిగించాలని వినతిపత్రం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయూటీసీ నాయకులు బహుగుణ, చందు, అనిల్, అజిత్‌కుమార్, కృష్ణ, బాలమణి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

బస్తీలపై యమపాశాలు

- ఇళ్లపై వేలాడుతున్న కరెంట్ వైర్లతో పరేషాన్
- ఎప్పుడు ఏమవుతుందో తెలియక కాలనీవాసులు ఆందోళన



రామ్‌నగర్ కాలనీలో వేలాడుతున్న కరెంట్ వైర్లు

కందనూలు: బస్తీలపై మృత్యువు నాట్యం ఆడుతుందని జిల్లా కేంద్రంలోని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి మిద్దె మీదకు వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సివస్తుందని అంటున్నారు. బస్తీలలో ఇంటి పక్కనుంచి ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా తీసిన త్రీఫేస్ కరెంట్ లైన్‌తో ప్రజలు బెంబెలె త్తుతున్నారు. ఈదురుగాలులతో కురుస్తున్న వానలకు కరెంట్ తీగలు ఒక దానితో ఒకటి తాకి ఇంటి గోడలకు ఎర్తింగ్ అవుతుందని బస్తీ వాసులు అవేదనన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 2, 3 వార్డులతోపాటు, ఎర్ర గడ్డ, హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్‌కాలనీ, సం జయ్‌నగర్ కాలనీలలో కరెంట్ వైర్లు ప్రమాదకారంగా ఇంటి మిద్దెకు వేలాడుతూ ఉన్నాయని స్థానికులు అంటున్నారు.

ప్రశాంతతకు మారు పేరు

పట్టణాలలో ప్రశాంతమైన, పొల్యూషన్ రహితమైన ప్రాంతాలుగా కాలనీలకు పేరుంది. నాగర్‌కర్నూల్ పట్ట ణంలో ప్రస్తుతం 20వార్డులు, సుమారు 33 వేల జనా బా ఉంది. పచ్చని చెట్లతో ఎంతో ఆహ్లాదకరమైన వాత వరణంలో ఉండే కాలనీలు అస్తవ్యస్తంగా తీసిన కరెంట్ వైర్లతో భయానక వాతవరణం ఏర్పడిందని కాల నీవాసులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్ల క్ష్యంతో బస్తీలలో ఇళ్ల మధ్య స్తంబా లు ఏర్పాటుచేసి ఇంటికి అతిసమీపం నుంచి తీసిన వెలాడే కరెంట్ తీగల తో అనేక ప్రమాదాలు జరుగుతున్నా యని స్థానికులు ఆందోళన వ్యక్తంచే స్తున్నారు. నివాసాలకు తాకుతూ కరెంట్ వైర్లు ఉండటంతో చిన్న పిల్లలు ఇంటి మిద్దెపైన ఆడుతూ విద్యుత్ వైర్లకు తాకి తీవ్రగాయాల పాలై మరణించిన సంఘటనలు అనే కం ఉన్నాయని కాలనీవాసులు అం టున్నారు. విద్యుత్ శాఖ అధికారు స్పందించి బస్తీలలో తీసిన కరెంట్ ఒపెన్ త్రీఫేస్ వైర్లకు ప్లాస్టిక్ పైపులను తొడగితే ప్రమా దాలు తగ్గే అవకాశం ఉందని కాలనీవాసులు కోరుతు న్నారు.

విద్యుత్ వైర్లను తొలగించాలి



ప్రమాదకరంగా ఇంటి మిద్దెపైనుంచి ప్ర మాదకరంగా వెల్లే విద్యు త్ వైర్లను తొల గించాలి. వర్షంతో కూడిన ఈదురుగా లులు వచ్చినప్పు డు వైర్లు గాలికి ఉగి ఇంటికి ఎర్తింగ్ వస్తుంది. అధి కారులు స్పందించి ప్రమాదకరమైన వైర్లను తొలగించాలి.

-జీవన్‌కుమార్

సమాచారం ఇస్తే తొలగిస్తాం

ప్రమాదకరంగా, శితిలావస్థకు వచ్చిన స్తంబాల గురించి సమాచారం ఇస్తే వెంటనే మరమ్మతుల కు సంబంధించిన పనులు చేపడుతాం. ఇంటి పై నుం చి ప్రమాదకరంగా వైర్లు ఉంటే తొలగి స్తాం. ప్రభుత్వం నుంచి నిధులు వస్తే పాత స్తంబాల స్థానంలో కొత్తవి ఏర్పాటుచేసి వైర్లను సరిచేస్తాం.

-మేఘనాథ్

క్రీడలతోనే మానసికోల్లాసం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

తాడూరు: మండలంలోని సిర్సవాడ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఒకరోజు మండల స్థాయి క్రీడ లను తహసీల్దార్ చంద్రశేఖర్, ఇన్‌చార్జ్ ఎస్ఐ కన కయ్య, ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ లింగమ్మ ప్రార ంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో క్రమశిక్షణ, మానసిక, శారీరక ఆరోగ్యంతోపాటు మంచి నడవడిక వస్తుందన్నారు. క్రీడలు శరీర దారుఢ్యాన్ని పెంచడమే కాక వివిధ రంగా ల్లో విద్యార్థులు ఎదిగేం దుకు ఉపయోగ పడతాయ న్నారు. క్రీడలకు సంబంధించిన వివరాలపై అవగాహ న కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ప్రసాద్ గౌడ్, టీజీపీఈటీ ప్రధాన కార్యదర్శి రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ అలివేలమ్మ, జీహెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, క్లాస్‌మేట్ జిల్లా బాధ్యులు ఆనంద్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, పీఈటీ వెంకటేశ్వర్లు, పురంచంద్, దయాకర్‌రెడ్డి, రమేష్, మోహన్ లాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లట్టుపల్లి వైద్యాధికారికి షోకాజ్ నోటీస్

కందనూలు : బిజ్నాపల్లి మండలంలోని లట్టుపల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారి డా.మహేశ్వ రికి జిల్లా వైద్యాధికారి డా.సుధాకర్ లాల్ శనివారం షోకా జ్ నోటీస్ జారీచేశారు.లట్టుపల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీచేసిన ఆయన ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధులకు డాక్టర్ మహేశ్వరీ గైర్హజరైనట్లు కావడమే ఈషోకా జ్ నోటీసు జారీకి కారణంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి వైద్యాధికారి ఆస్ప త్రులలో రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు.

వైద్యాధికారుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న వైద్య అధికారుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీచేశారు. శాఖల వారిగా పోస్టుల వివరాలు 5 పీహెచ్‌సీలో, 5 వైద్యాధికా రు ల భర్తీకి కలెక్టర్ ఈ శ్రీధర్, జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్‌తో కలసి నోటిఫికేషన్ జారీచేశారు. సెప్టెంబర్ 5వతే దీలోపు దరఖాస్తుచేసుకోవాలని సూచించారు.

లోకల్ వాయిస్

కంప చెట్లను తొలగించాలి



కందనూలు : పట్టణం లోని శ్రీనగర్ కాలనీలోని శ్రీపురం రోడ్డు పక్కన పాత కల్లు కంపౌండ్ వదంద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారం చుట్టూ కంప చెట్లు మొలచి ప్రమాదభరితంగా మారింది. అధికారుల కు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఇప్పుడైన స్పం దించి కంప చెట్లు తొలగించాలి.

-మల్లేష్, శ్రీనగర్‌కాలనీ, నాగర్‌కర్నూల్

గుంతలు పూడ్చాలి



కందనూలు : పట్టణం లోని బీసీ కాలనీలో ప్రస్తుతం కురిసిన వర్షా లకు అంతర్గత రోడ్లు గుంతలు ఏర్పడి వాహన దారులకు, కాలనీ ప్రజలకు ఇబ్బందిగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేసి గుంతలు పూడ్చాలి

- రాజేష్ గౌడ్, నాగర్‌కర్నూల్.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గుంటూరు మహబూబ్‌నగర్ వాతావరణం వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.4°/25.2° 30.1°/22.6

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్



హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

కీర్తి.. నిను సాకేదెవరమ్మా!

- కూలీలను కబలించిన రోడ్డు ప్రమాదం
- ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరి దుర్మరణం.. మరొకరికి తీవ్రగాయాలు
- తల్లి మృతి.. పాల కోసం దుఃఖిస్తున్న ఏడు నెలల చిన్నారి



మృతిచెందిన రాజు



మృతిచెందిన ముడావత్ సునీత

గోపాల్‌పేట (వనపర్తి): అయ్యో.. దేవుడా! నన్ను అవిటివాడిగా పుట్టించావు.. వీరికి తల్లిని దూరం చేశావు.. అమ్మా కీర్తి.. నిను సాకేదెవరమ్మా.. మాకు దిక్కెవరయ్యా అంటూ ఆ తండ్రి విలపించిన తీరు.. గుక్కెడు పాల కోసం గుక్కపట్టి ఏడుస్తున్న ఏడు నెలల చిన్నారి.. తమ చుట్టూ ఏం జరుగుతుందో తెలియని మరో ఇద్దరు పసివాళ్లను చూస్తే.. ఆ చుట్టుపక్కల ఉన్న వారి గుండెలు అవిసిపోయాయి.. పొట్ట కూటికోసం కూలీ పనులకు వెళ్లిన ఓ తల్లి.. రోడ్డు ప్రమాదంలో మృత్యువాతపడి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది..

జానెడు పొట్టకోసం..

జానెడు కడుపు నింపుకొనేందుకు కూలికి వెళ్లిన ఇద్దరు కూలీలు రోడ్డు ప్రమాదంలో శవాలుగా మారగా.. మరో కూలీ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడటంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఓ తల్లి మృతితో ఏడు నెలల చిన్నారి పాల కోసం గుక్కపట్టి ఏడవడం అందరినీ కలచివేసింది. ఈ విషాదకర సంఘటన శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో గోపాల్‌పేట సమీపంలోని దేవరమిట్ట వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తి సమీపంలోని ఇటుకల బట్టి నుంచి శుక్రవారం ట్రాక్టర్‌లో ఇటుకలు వేసుకుని రేవల్లిలో అన్‌లోడ్ చేసి తిరిగి వస్తున్నారు. ఏదుట్ల దాటాక దేవరమిట్ట ప్రాంతంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడింది. ఆ సమయంలో వర్షం కురుస్తుండడం, ట్రాక్టర్ అతివేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కకు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో గట్టు మండలం మిడిదొడ్డికి చెందిన డ్రైవర్ రాజు(38), గోపాల్‌పేట మండలం చెన్నూరు ఎనికితండాకు చెందిన ముడావత్ సునీత(28) ఇంజన్ కిందపడడంతో అక్కడికక్కడే విగత జీవులుగా మారారు. ఎనికితండాకు చెందిన మరో మహిళ ముడావత్ జయమ్మ ఎగిరి పక్కకు పడడంతో కుడిచేయి విరిగింది. అటు వైపు వెళ్తున్న బాటసారులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్‌ఐ సైదులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన జయమ్మను బస్సులో వనపర్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ట్రాక్టర్ ఇంజన్‌లో ఇరుక్కున్న మృతదేహాలను బయటికి తీసి ఆటోలో మార్చురీకి పంపించారు. ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని, గాయపడిన జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

ముగ్గురు కూతుళ్లు.. వికలాంగ భర్త

ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో మృతిచెందిన ముడావత్ సునీతకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. చిన్నపాప కీర్తికి ఆరు నెలలు, గాయత్రి(3), సుజాత(2). భర్త శంకర్ వికలాంగుడు. కుటుంబ భారమంతా సునీతనే మోస్తుంది. గత నాలుగు రోజుల నుంచి తండాకు చెందిన జయమ్మతో కలిసి ఇటుక బట్టిలో కూలీ పనులకు వెళ్తున్నారు. రెండో ట్రిప్పు ఇటుకలు ఖాళీ చేసి తిరుగు ప్రయాణంలో తాడిపర్తి గ్రామం వద్ద దిగి తండాకు వెళ్దామనుకున్నారు. కానీ గోపాల్‌పేట సమీపంలోకి రాగానే ట్రాక్టర్ బోల్తా పడడంతో సునీత దుర్మరణం పాలవగా.. జయమ్మ తీవ్రంగా పడింది. తల్లి మృతితో ఏడు నెలల చిన్నారి ఆస్పత్రి వద్ద పాల కోసం గుక్క పట్టి ఏడవడం అందరిని కలచివేసింది. ముగ్గురు పిల్లలను ఎలా పోషించాలని భర్త కన్నీరుమున్నీరుగా విలపించారు.



తల్లిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులతో తండ్రి శంకర్

బతుకుదెరువు కోసం వచ్చి..

గట్టు మండలం మిడిదొడ్డికి చెందిన రాజు బతుకుదెరువు కోసం గత ఆరు నెలల నుంచి వనపర్తి సమీపంలోని ఇటుకల బట్టి దగ్గర ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబానికి దూరంగా ఉంటూ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో డ్రైవర్‌గా పనికి కుదిరాడు. చివరికి కుటుంబ సభ్యులను చూడకుండానే మృతిచెందాడు. అయితే రాజు భార్యతో గొడవ పడి వచ్చాడని, ఇంటికి వెళ్లి రమ్మని చెప్పినా వినిపించుకోలేదని ఇటుకల బట్టీ యజమాని పేర్కొన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సేవలు		
సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



గుర్తుతెలియని వాహనం ఢీకొని..



మృతిచెందిన శ్రీనివాసులు


మానవపాడు (అలంపూర్): పంట పొలాలకు పిచికారి మందు కొనుగోలు చేసి తిరుగు ప్రయాణంలో రైతుకూలీ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని చెన్నిపాడుకు చెందిన శ్రీనివాసులు(26) తన అక్క చిట్టెమ్మతో కలిసి అలంపూర్ చౌరస్తాలోని ఫర్టిలైజర్ దుకాణంలో పంటలకు కావాల్సిన పిచికారి మందులను కొనుగోలు చేయడానికి వెళ్లాడు. మందులను కొనుగోలు చేసి అక్క చిట్టెమ్మకు ఇచ్చి చెన్నిపాడుకు ఆటోలో పంపించాడు. తనకు అలంపూర్ చౌరస్తాలో పని ఉందని సాయంత్రం ఇంటికి వస్తానని చెప్పాడు. రాత్రి 7.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి బైకుపై ఎక్కి స్వగ్రామానికి వస్తుండుగా మార్గమధ్యలో పోతులపాడు స్టేజీ దగ్గర వారు వస్తున్న వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో శ్రీనివాసులుకు తీవ్రరక్త గాయాలై రోడ్డుపై పడిపోగా.. స్థానికులు 108లో కర్నూలు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. సంఘటనా స్థలానికి ఉండవెల్లి ఎస్‌ఐ చంద్రమోహన్ వెళ్లి పరిశీలించారు. రోడ్డుపై ఉన్న రక్తపు మరకలు, బైకు జారీపడిన గుర్తులు ఉండటంతో బైకుపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతోనే శ్రీనివాసులు మృతిచెంది ఉండవచ్చని పేర్కొన్నారు. శ్రీనివాసులు భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	133	156

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు



నా చిన్నతనం నుంచి..

నాచిన్నతనం అంటే ఊహ తెలిసినప్పటినుంచి 50ఏళ్లకుపైగానే ఇక్కడ వినాయక ఉత్సవాలు చూస్తున్నా. ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఎక్కడికైనా వెళ్లేటప్పుడు వినాయకుడికి దండంపెట్టుకుని వెళ్తా. అన్ని పనులు సవ్యంగా సాగుతాయి.

– లక్ష్మమ్మ, గుండప్ప కాంపౌండ్, బాదేపల్లి

నాన్న ఆశయాలకు అనుగుణంగా..



స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా నాన్న ప్రారంభించిన గణేష్ ఉత్సవాలను ఆయన మరణాంతరం 23ఏళ్లుగా కొనసాగిస్తున్నాము. ఇప్పటివరకు ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆ వినాయకుడి ఆశీర్వాదంతో ముందుకు తీసుకెళ్తున్నాం. భవిష్యత్‌లోనూ ఉత్సవాలను కొనసాగిస్తాం.

– జీవన్‌గుండప్ప, బాదేపల్లి



బాదేపల్లిలో 77ఏళ్లుగా..

గుండప్పకాంపౌండ్ గణేషుడు





బాదేపల్లి గుండప్పకాంపౌండ్‌లో గణేష్ మందిరం, ఆలయంలో ప్రతిష్ఠించిన విగ్రహం

జడ్చర్ల టౌన్: స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటానికి కార్యాచరణ రూపొందించాలనే ఉద్దేశంతో బాలగంగాధర్ తిలక్ కోల్‌కతాలో వినాయక ఉత్సవాలు ప్రారంభించి దేశం అంతా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు నాటి స్వాతంత్ర్య సమరయోధులు గుండప్ప మరికొందరు కలసి ప్రస్తుత బాదేపల్లి గణేషమందిరంలో 1940లో మట్టితో తయారు చేసిన వినాయకుడితో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. 11రోజుల పాటు భజనలు, కీర్తనలు, పూజలు నిర్వహిస్తూ అన్నదానాలు చేస్తూ సంబరాలు నిర్వహిస్తూ పోరాటానికి ప్రణాళికలు రూపొందించేవారు. 1952లో గణేష్‌మందిరం నిర్మాణానికి శ్రీకారం చుట్టి అదే ఏడాది జైపూర్ నుంచి తీసుకువచ్చిన పాలరాతి గణేష్‌తోపాటు లక్ష్మీనారాయణ, ఆంజనేయుడు, పార్వతిదేవి, శివలింగం విగ్రహాలు సైతం ప్రతిష్ఠించారు. గుండప్ప మృతిచెందినప్పటికీ ఆయన కుమారులు శ్రీనివాసప్ప, జీవన్, కుటుంబ సభ్యులు ఉత్సవాలను కొనసాగిస్తున్నారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపులో మొదట గుండప్పకాంపౌండ్ వినాయకుడు ఉండటం అనాదిగా వస్తుంది.



ధూల్‌పేటలో విగ్రహాల తయారీ



సుశీలబాయి

1940 ఏటా నుంచే మట్టి వినాయకులను పేటలోని ధూల్‌పేటకు చెందిన సుబ్బారావు భార్య సీతబాయి గణనాథులను తయారు చేసిన ఘనత ఉంది. అదే క్రమంలో ఆమె కోడలు సుశీలబాయి వినాయకుడి విగ్రహాలను తయారు చేసే పనిలో పడింది. ఆలా 50 ఏళ్లుగా వినాయకుడి విగ్రహాలను తయారు చేస్తూ జీవనోపాధి పొందేవారు. అలా గణనాథుల విగ్రహాలను తయారు చేస్తుండడంతో వారి ఇంటి పేరే 'గణపతోళ్ల' ఇళ్లుగా మారిపోయింది.

అమ్మకు ప్రేమతో..



మేము నలుగురు అన్నదమ్ములం. నేను అర్టిస్టుగా పనిచేసే వాడిని. మా అమ్మ మట్టితో గణనాథులను తయారుచేసేది. నిత్యం విగ్రహాలు వివిధ రూపాల్లో రంగురంగులుగా మారుతున్న కాలానికి అనుగుణంగా తయారు చేయాల్సి వచ్చింది. మా అమ్మ చేసే పనిని ప్రేమతో నేను నేర్చుకుని 20ఏళ్లుగా గణనాథుడి విగ్రహాలను తయారుచేస్తున్నా. మారుతున్న కాలంలో ఫ్లాస్టర్ ఆఫ్ పారీస్, సాంచాలతో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నా. మట్టి వినాయకుడి విగ్రహాలను తయారీ కొనసాగిస్తున్నా.

– వినోద్‌కుమార్, విగ్రహాల తయారీదారు, నారాయణపేట

బాహర్‌పేటలో తొలి అడుగు

స్వాతంత్ర్య సమరంలో బాలగంగధర్ తిలక్ స్ఫూర్తితో బాహర్‌పేటకు చెందిన శంబు యంకోభ, గుండా యంకోభ, శంబు వీరన్న 1943లో హనుమాన్ మందిర్ వద్ద వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశారు. తొమ్మిది రోజుల పాటు పూజలు చేసి ఆ ప్రాంతంలో ఉన్న బావిలో నిమజ్జనం చేస్తూ వచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా భక్తిభజనలు, సంకీర్తనలతో నిమజ్జన ఉత్సవాలను ప్రారంభించి బారంబావిలో నిమజ్జనం చేసేవారు. 1993లోనే బహర్‌పేటలో స్వర్ణోత్వావాలను జరుపుకున్నారు. అదేవిధంగా 1960లో మరుగమ్మ ఆలయంలో స్వకున్‌సాళీ సమాజ్ ఆధ్వర్యంలో, 1968లో దూల్‌పేటలోని అంబభవానీ ఆలయం, గొడుగ్గేరి ఆంజనేయస్వామి ఆలయం, సుభాష్‌రోడ్‌లోని కలాల్‌వాడి ఆంజనేయస్వామి ఆలయాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తూ వచ్చారు.

భిన్న రూపాలు.. వైవిధ్య అలంకరణలు

✦ బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తిగా.. ✦ 86ఏళ్లుగా 'పేట'లో గణేశ్ ఉత్సవాలు


నారాయణపేట: వినాయక చవితి ఉత్సవాలు వాడవాడన మార్మోగుతున్నాయి. హైదరాబాద్ తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించి ప్రత్యేకంగా నిలుస్తుంది. తొమ్మిదిరోజుల పాటు వేడుకలు జరుపుకుంటారు. మహారాష్ట్రలోని పూణేలో 1894లో స్వాతంత్ర్య సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్య కాంక్ష ప్రజల్లో రగిలించాలన్న ఉద్దేశంతో మొదటిసారిగా ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రోత్సహించారు. అదేక్రమంగా దేశంలో అన్నిప్రాంతాలకు విస్తరించింది. 'పేట'లో 86 ఏళ్లుగా కొనసాగుతున్నాయి.



నిమజ్జనోత్సవంలో గొడుగ్గేరి అంగధుడి బలప్రదర్శన(ఫైల్)

వైవిధ్యం.. ప్రత్యేకం

1972 నుంచి నిమజ్జనోత్సవాన్ని నిర్వహించడంలో పోటీ నెలకొంది. చిన్న, పెద్దవి కలిసి 150విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. 1972లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పటి దృశ్యం, 2001లో కార్గిల్ యుద్ధం వంటి దృశ్యాలను రూపొందించి విశేషంగా ఆకట్టుకున్నారు. ఆ తర్వాత విగ్రహాల ఎదుట చేపలు, ఏనుగులు, రాక్షసులు వంటివి అలంకరణలు చేస్తూనే రామాయణం, మహాభారతం, భాగవతం ఘట్టాలు, గజేంద్ర మోక్షంలో గరుత్మంతుడు రెక్కలాడించడం, విష్ణుచక్రం కదులుతూ మునలికి తగులుతుండం, బాధతో మొసలితోక ఆడించడం ఘట్టాల్ని కదిలే శకటంపై రూపొందించడం విశేష అలంకరణలు రూపొందించారు. చూపరులను కనువిందు చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ బాణాలు, గదలు కదలడం, బొమ్మల కాళ్లు, చేతులు ఆడించడం వంటి అలంకరణలు చేస్తూ వచ్చారు. ఈ ప్రక్రియ రాష్ట్రంలోనే ప్రత్యేకత సంతరించుకుంది.



బలిచక్రవర్తి రూపంలో మట్టి వినాయకుడు (ఫైల్)

పర్యావరణ పరిరక్షణ కోసం '
విశేష స్పందన లభించిం
ప్రతిష్ఠించండి.. సెల్ఫీ తీసి పం
పిలుపునకు పలువురు స్పందిం
వద్ద తీసిన సెల్ఫీని పంపిస్తే
ప్రకటించగా... నాలుగు జిల్లా
ఫొటోలు అందాయి. అలా వచ్చి

సాక్షి 8,9
ఆదివారం |
ఆగస్టు | 27 | 2017

గణేష్‌తో



బాలస్వామి, మరికల్





రాఘవేందర్, పాతబజార్, వనపర్తి



పూర్ణవిక, హైమావతి, జడ్చర్ల



లక్ష్మీకాంత్, నారాయణపేట



జైహనుమాన్ యూత్, శేర్నపల్లి



టి.రాఘవేంద్ర, కొత్తపల్లి, గద్వాల



సింగరాజు శ్రీను, అవురాసిపల్లి, నాగర్‌కర్నూల్



జయప్రకాశ్, సాగరకాలనీ ఎనుగొండ, మహబూబ్‌నగర్



శ్రీరామయూత్, రాంనగర్ కాలనీ, నాగర్‌కర్నూల్





శ్రీనివాస్, రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్

సాక్షి' చేసిన ప్రయత్నానికి
ంది. 'మట్టి విగ్రహాలను
ాపించండి' అంటూ ఇచ్చిన
ంచారు. ప్రతిష్ఠించిన విగ్రహం
పత్రికలో ప్రచురిస్తామని
ాల నుంచి పెద్దసంఖ్యలో
్చిన ఫొటోల నుంచి ఎంపిక
చేసిన ఫొటోలను ఇక్కడ
ఇస్తున్నాం..



ఓ సెల్ఫీ



జి.మౌనిక, బ్రహ్మంగారి వీధి, వనపర్తి



ఎం.హరీష్, గంజిపేట, గద్వాల





కాళికమాత దేవాలయం, మాగనూర్

భగత్‌సింగ్ యూత్, నారాయణపేట



టి.రవిశంకర్, భీంనగర్, గద్వాల



ప్రతిభ, నవాబ్‌పేట



మేఘనా బ్రాహ్మణవాడి, మహబూబ్‌నగర్, గీత, నారాయణపేట



శ్రవణ్, బీకేరెడ్డి కాలనీ, మహబూబ్‌నగర్



బాలాజీనగర్ కాలనీ, మహబూబ్‌నగర్

నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు



సాక్షి, వనపర్తి: గణేష్ నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు చేశాం. జిల్లాలో 1,596 గణేష్ మండపాల వద్ద పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాం. మూడు లేదా నాలుగు గ్రామాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి హెడ్‌కాని స్టేబుల్, ఏఎస్ఐ స్థాయి అధి కారులతో తనిఖీలు నిర్వ హిస్తున్నాం. జిల్లాలో వినాయకుడి నిమజ్జన కార్యక్రమాలు 5, 7, 9వ రోజుల్లో ఎక్కువగా జరుగుతాయి. నిమజ్జనం జరిగే రోజుల్లో పూర్తిస్థాయి బందోబస్తును కల్పి స్తాం. వనపర్తిలోని నల్ల చెరువు, మదనాపురంలోని కొత్తపల్లివాగు, పెబ్బేరు మండలం రంగాపూర్ ఘాట్ వద్ద ప్రత్యేకంగా క్రేన్‌లను ఏర్పాటు చేస్తున్నాం. విద్యుద్దీపాలు తదితర ఏర్పాట్లన్నీ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పూర్తిచేస్తాం.

– రోహిణి ప్రియదర్శిని, ఎస్పీ, వనపర్తి



శాంతియుతంగా జరుపుకోవాలి



గద్వాల క్రైం: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించడానికి ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశాం. బక్రీద్ పండగ సైతం సెప్టెంబర్ 2వ తేదీనే ఉండటంతో ఎర్రవల్లి, పుల్లూరు, కర్ణాటక సరిహద్దులోని బల్గెర, నందిన్నె చెక్ పోస్టులను ఏర్పాటు చేశాం. ఇక వివిధ మండపాల నిర్వాహకులు ప్రార్థనా మందిరాలు, పాఠశాల, కళా శాల, ఆస్పత్రుల వద్ద డీజేలను ఏర్పాటు చేయ కుండా చర్యలు తీసుకున్నాం. ఇప్పటి వరకు గద్వాల, మల్దకల్, ధరూరు, శాంతినగర్, గట్టు, కేటీదొడ్డి, అయిజ, మానవపాడు, ఇటిక్యాల తదితర మండలాల్లో గణనాథు లను ప్రతిష్ఠించేందుకు 1041 దరఖాస్తులు రాగా.. ప్రతి మండపానికి ప్రత్యేక నంబర్ కేటాయించాం. దీంతో ఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే తెలిసిపోతుంది. నిమ జ్జనం రోజు బందోబస్తుకు 130 మంది శిక్షణ పోలీసులను నియమించాం. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని గద్వాలలోని నదీఅగ్రహారం, బీచుపల్లి వద్ద ప్రత్యే కంగా క్రేన్ ఏర్పాటు చేశాం. రెవెన్యూ, విద్యుత్, స్వచ్ఛంద సంస్థలు, ఉత్సవ కమిటీల నిర్వాహకులు, భక్తుల సహాయంతో అన్ని చర్యలు తీసుకుంటాం. ప్రతి మండపం నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించి ఆనందంగా నిమజ్జనం చేయాలి.

– విజయ్‌కుమార్, ఎస్పీ, జోగుళాంబ గద్వాల జిల్లా

ఉత్సవం.. కావాలి ప్రశాంతం

- 30న వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు
- విగ్రహాలను తరలించడానికి వంద లారీల ఏర్పాటు
- ఐదున్నర అడుగులకుపైగా విగ్రహాలు బీచుపల్లికి..
- మున్సిపల్ టౌన్‌హాల్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

మహబూబ్‌నగర్ క్రైం: వినాయక చవితి వచ్చిందంటే చాలు.. వాడవాడలా మారుమోగుతుంటాయి.. ప్రతి గల్లీలో సందడి.. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావ రణం నెలకొంటుంది.. మహబూబ్‌నగర్ జిల్లాలో 5 వేల మండపాలకు పైబడి ఉన్నాయి.. ఈ నేపథ్యంలో గతేడాది చోటుచేసుకున్న దుర్ఘటనలు ఈసారి తిరిగి చోటు చేసుకోకుండా అప్ర మత్తం అవ్వాల్సి ఉంది. ప్రత్యే కించి పోలీసుల సూచన మేరకు నిమజ్జనానికి ముందుకు కద లాలి. ఇతర విద్యుత్, అగ్ని ప్రమాదాలు చోటు చేసుకో కుండా జాగ్రత్తలు తీసుకోవా లి. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనానికి సహకరిస్తేనే నవరాత్రుల సంతోషం ఏడాదంతా ఉంటుంది.

ఐదు శాఖల అధికారులతో..

నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ మైదానంలో ఐదు శాఖల అధికార లను కలిపి ఒక కంట్రోల్ రూంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ పోలీస్, రెవెన్యూ, ఆరోగ్య శాఖ, విద్యుత్, అగ్నిమాపక శాఖలకు సంబంధిం చిన ముఖ్య అధికారులు అందుబాటులో ఉంటారు. క్లాక్‌టవర్, మున్సిపల్ మైదానం ఇతర ప్రాంతాల్లో ఎలాంటి ఘటనలు జరిగినా వెంటనే కంట్రోల్ రూంకు తెలియజేస్తారు. అదేవిధంగా పట్టణంలో ఉండే 45 సీసీ కెమెరాలు నిమజ్జన వేడుకలపై ప్రత్యేకంగా ఎస్పీ కార్యాలయంలోని కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షిస్తారు.

ప్రతి మండపంపై నిఘా



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రతి మండపంపై ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. డీజే యజమానులకు ఇప్పటికే నోటీసులు అందిం చాం. అయినా మండపాల నిర్వాహకులకు డీజేలు ఇస్తే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. శోభా యాత్ర సందర్భంగా పట్టణంలో ఉండే ప్రధాన చౌరస్తాలో ఎస్ఐ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారు. సెక్టార్ వారిగా పికెట్ నిర్వ హించి ప్రత్యేక గస్తీలను ఏర్పాటు చేస్తాం. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 4 వరకు ఊరేగింపు ఉన్న ఈ నెల 30న మాత్రం అధిక సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనం కోసం వెళ్లనున్నాయి. ఈ శోభా యాత్ర కోసం ఏర్పాట్లు చేశాం. గణనాథులను పట్టణం నుంచి తర లించడానికి మహబూబ్‌నగర్, జడ్చర్లకు కలిపి వంద లారీలు అందుబాటులో ఉంచుతాం.

– భాస్కర్, డీఎస్పీ, మహబూబ్‌నగర్

ఐదు రోజులపాటు పూజలు

మహబూబ్‌నగర్‌లో ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకొని.. నిమజ్జనం వైపు కదలనున్న గణపయ్యల దగ్గర పోలీసులు ప్రత్యేక బలగాలను కేటాయించనున్నారు.. 30న నిమజ్జనం సంద ర్భంగా ముగ్గురు డీఎస్పీలు, 11 మంది సీఐలు, 41 ఎస్ఐలు, 112 ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుల్స్, 282 మంది కానిస్టేబుళ్లు, 102 మంది హోంగార్డులను బందోబస్తు కోసం కేటాయించారు. అయితే శోభాయాత్ర రోజున జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి సిబ్బంది పట్టణానికి రానున్నారు. పట్టణంలో వివిధ కాలనీలో ఉన్న గణనాథులు నిమజ్జనం కోసం ర్యాలీగా క్లాక్‌టవర్ వరకు చేరుకుని అక్కడి నుంచి హన్వాడ, బీచుపల్లి, రంగాపూర్ తదితర ప్రాంతాల వైపు వెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదున్నర అడు గులు ఉన్న గణనాథులను తరలించడా నికి ప్రత్యేకంగా 70 లారీలను అందు బాటులో ఉంచారు. అలాగే జడ్చ ర్లలో మరో 30 లారీలను ఏర్పాటు చేశారు. వీటిని బీచుపల్లి, రంగా పూర్‌కు తరలించడానికి అధికా రులు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్ట ణంలో నవరాత్రుల సందర్భంగా పట్టణంలో ఏడు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.

సంప్రదాయబద్ధంగా శోభాయాత్ర



రాజవీధిలో హనుమాన్ యువక బృందం ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం

కొల్లాపూర్: పట్టణంలోని పాతబస్టాండ్ రాజవీ ధిలో 42 ఏళ్లుగా హను మాన్ యువక బృంద సభ్యులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహి స్తున్నారు. 1975లో స్థానిక యువ కులు చందాలు పోగుచేసి రాజవీ ధిలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి వరకూ శ్రీరామమందిరంలో మాత్రమే మట్టితో తయారు చేసిన విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజించేవారు. తొలిసారిగా హనుమాన్ యువకబృంద సభ్యులు బహిరంగ ప్రదేశంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించి చవితి వేడుకలు జరిపారు. అప్పట్లోని గ్రామంలోని అన్ని కాలనీల వాళ్లు ఇందులో సభ్యులుగా ఉండేవారు. నాటి నుంచి నేటి వరకూ క్రమం తప్పకుండా రాజవీధిలో విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. 2009 వరకూ ఇక్కడ నిర్వహించే సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల వారు కూడా విచ్చేశారు. కొల్లాపూర్ ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారందరూ ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాత విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తొలి తరం వారు పలు రంగాల్లో, ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం రాజవీధిలోని యువకులే విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఉత్సవాలను జరుపుతున్నారు. ఈ విగ్రహ నిమజ్జన ఊరేగింపు ప్రతి సంవత్సరం సంప్రదాయ రీతిలో సాగుతూ ప్రజలను ఆకట్టుకుంటుంది.

జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: నాగర్క ర్నూల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 2 వేల వినాయక విగ్రహాలను ఊరూరా ప్రతిష్ఠించినట్లు గుర్తించాం. అన్ని వినా యక మంటపాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశాం. ప్రతి గ్రామంలో శాంతి కమిటీని ఏర్పాటు చేయ డంతోపాటు మండల స్థాయిలోని పోలీస్‌స్టేషన్లలో వీరందరి పేర్లు నమోదు చేశాం. బక్రీద్ పండగ కూడా నిమజ్జన తేదీలలో ఉండ టంతో ఇరువర్గాలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాం. వినా యక చవితి నవరాత్రి ఉత్సవాల్లో అదనపు భద్రత కోసం 200 మంది సిబ్బందిని కేటాయించాం. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా 24 గంటలూ గస్తీ నిర్వహిస్తున్నాం.

– అనసూయ, అదనపు ఎస్పీ, నాగర్‌కర్నూల్

ఆధ్యాత్మికం.. సందేశాత్మకం



గద్వాల: వినాయక ఉత్సవాలను పురస్క రించుకొని జిల్లాకేం ద్రంలోని గణేష్ మండపాల నిర్వాహకులు ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, సామా జిక అంశాలపై సందేశాన్నిస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించుకుంటూ వైవిధ్యభరితంగా అలంకరిస్తున్నారు. భక్తులకు సరికొత్త అనుభూతిని అందిస్తున్నారు. స్థానిక వేదనగర్‌కాలనీలోని శాంతిప్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో 24 ఏళ్ల నుంచి గణేష్ మండపాలను కొనసాగిస్తు న్నారు. ప్రతి ఏడాది ఏదో ఒక అంశంతో గణేష్ మండపాన్ని తీర్చిదిద్ది ప్రత్యేకతను చాటుకుం టున్నారు. నారాయణపేటలో చూసిన గణేష్ మండపాలను స్ఫూర్తిగా తీసుకొని గద్వాలలో కూడా అలాంటి తరహాలో మండపాలను తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నదాత, చదువుల పండగ, అమరనాథ్ శివలింగం, అమ్మోరు తల్లిని దర్శించుకోవడం, తెలం గాణ ఉద్యమం సమయంలో ఉస్మానియా యూనివర్సిటీలో తలెత్తిన అంశాలను ప్రతిబింబించే విధంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు ఈగ, అనకొండ సినిమాల నేప థ్యం, దేశభక్తి, పలు సామాజిక అంశాలను ప్రస్తావిస్తూ మండపాలను తీర్చిదిద్దారు. తాజాగా బాహుబలి–2లో ఏనుగు తొండంపై వినాయకుడు ఎక్కి రాక్షసుడిని సంహరిస్తున్న తరహాలో మండపాన్ని ఏర్పాటు చేశారు.

- అఖిలపక్ష సమావేశంలో వక్తల పిలుపు
- 28న నియోజకవర్గ కేంద్రంలో ధర్నా

నీళ్లకోసం ఐక్యపోరాటం



దేవరకద్ర: రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

దేవరకద్ర: ఉమ్మడి పాలమూర్ జిల్లాకు వచ్చే నీళ్లకోసం నిర్వాసితుల నష్టపరిహారానికి ఐక్యపోరాటం చేయాలని పాలమూర్ అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి పిలుపునిచ్చారు. శనివారం దేవరకద్రలోని శ్రీనివాస గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ అఖిలపక్ష నేతల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూర్–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 69జీఓను అమలుపర్చకుండా డిజైన్ మార్చి జూరాల నుంచి శ్రీశైలంకు మార్చారని దీనివల్ల ఈ ప్రాంతం రైతులు తీవ్ర అన్యాయానికి గురువుతున్నారని ఆరోపించారు. పాలమూర్ పథకాన్ని రెండుగా విభజించాలని.. ఇందులో జూరాల నుంచి ఫేజ్–1గా చేపట్టాలని కోరారు. శ్రీశైలం నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్–2గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగం చేసి భూముల ముంపును నివారించి రైతులను కాపాడాలని కోరారు. నిర్మాణంలో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా ఒకే గొంతుకతో న్యాయ సాధనకు ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రచార ఉద్యమంతోపాటు ఈ నెల 28న ఉమ్మడి జిల్లాలోని 14నియోజకవర్గాలలో ధర్నాలు చేసి పాలకుల కళ్లు తెరిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా సాగునీటి వాటాను సాధించుకోడానికి అందరం కలిసి పనిచేద్దామని కోరారు. జూరాల నుంచి వరద జలాల పేరుతో నీటి తరలిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాకు రావాల్సిన నీటివాటాను సాధించుకోడానికి రైతాంగం తరలి రావాలని కోరారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద రైతులు ఏటా ఇబ్బందుల పాలవుతున్నారని పంటలు వేసుకుని నష్టాల పాలవుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులో ఉన్న 20అడుగుల నీటిని ఖరీఫ్ పంటలకు వదలానికి కోరారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీలు వేణుగోపాల్, బాల్ నర్సింహా, వెంకటేశ్వర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి, జగదీశ్వర్, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుట్రలను బద్దలు కొడుదాం

గద్వాల అర్బన్: పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డగోలుగా మారుస్తూ.. నల్గొండకు కృష్ణా జలాల్ని తరలించే టీఆర్ఎస్ పాలకుల కుట్రల్ని బద్దలు కొట్టేందుకు ప్రతిపక్షపార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమిస్తామని పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో అఖిపక్ష నాయకులు, ప్రజాసంఘాలతో కలిసి ఈ నెల 28న చేపట్టే ధర్నాకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవచారి మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డంకృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా కన్వీనర్ రహమాన్, సీపీఐ జిల్లా కన్వీనర్ ఆంజనేయులు, పీఏవీ జిల్లా కన్వీనర్ ఎక్బాల్‌పాషా, బీవీఎం వెంకట్రాములు, ీ ఎపీఎం వీవీ నర్సింహా, బీఎస్పీ దామోదర్‌నాథ్, రామిరెడ్డి, ఉసేన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

కల్వకుర్తిరూరల్: టీడీపీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరగాలని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మండల అధ్యక్షుడు బ్రహ్మం ఆధ్వర్యంలో మండల స్థాయ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం కల్పించడంతోపాటు వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించిందన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకర్గ సమన్వయకర్త బాలస్వామి మాట్లాడుతూ.. ప్రాజెక్టుల పేరుతో కల్వకుర్తికి జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పర్వత్‌రెడ్డి, మోపతయ్య, తిమ్మయ్య, పర్వత్‌రెడ్డి, గంగాధర్‌యాదవ్, ఆమనగల్లు మండల అధ్యక్షుడు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'పాలమూరు' నీటిని డిండికి తరలిస్తే సహించం

పాన్‌గల్(వనపర్తి): ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి నల్గొండ జిల్లా డిండికి సాగునీటిని తరలిస్తే సహించేది లేదని కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నీళ్ల, నిర్వాసితుల కోసం ఈ నెల 28న జిల్లా కేంద్రంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదుల ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాపై ప్రజలు, రైతులను చైతన్యం చేస్తున్నామన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించి, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలన్నారు. కోయిల్‌సాగర్, భీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ప్రాజెక్టుల చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలన్నారు. నీటి తరలింపును నిలిపివేయకపోతే రైతుల పక్షాన కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. మహాధర్నాకు జిల్లా నుంచి రైతులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాగివేణు, రాజేంద్రప్రసాద్‌యాదవ్, రఘుపతినాయుడు, రాముయాదవ్ ఉన్నారు.

ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం



గొర్రెలు పంపిణీ చేస్తున్న నిరంజన్‌రెడ్డి తదితరులు

వనపర్తిరూరల్: గ్రామీణులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కేసీఆర్, ప్రభుత్వ లక్ష్యమని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దగూడెం గ్రామానికి మంజూరైన గొర్రెల యూనిట్ల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో కులవృత్తులపై ఆధారపడి అధిక సంఖ్యలో జీవనం సాగిస్తారని.. అందుకే కులవృత్తులను ప్రోత్సహించి వారికి చేయూత నివ్వడం జరుగుతుందన్నారు. కనుమరుగైపోతున్న గ్రామాలను నిలుపుకోవాలంటే అక్కడ నివాసం ఉంటున్న కులవృత్తుల వారిని నిలబెట్టాలని.. ఆ దిశగా ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. అనంతరం 30యూనిట్ల గొర్రెలను పంపిణీ చేసినట్లు ఎంపీపీ శంకర్‌నాయక్ తెలిపారు. సర్ప ంచ్ పురుషోత్తంరెడ్డి, నాయకులు శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్, ఎంపీటీసీ నర్సింహగౌడ్, మాణిక్యం, లక్ష్మీకాంత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉస్మాన్, పాల్గొన్నారు.

హరగోపాల్‌నే తప్పుబడతారా!



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

వనపర్తిటౌన్: అవిభక్త పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై గళమెత్తిన పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌ను తప్పుబట్టడం అనైతికమని ఎమ్మెల్యే చిన్నారెడ్డి అన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, ఓఎస్‌డీ శ్రీధర్‌దేశ్‌పాండే తప్పుడు వ్యాసాలతో హరగోపాల్ వాదనలనే తప్పుబట్టడం విస్మయం కలిగిస్తుందన్నారు. పాలమూరు అధ్యయన వేదిక టీజేఏసీ సంయుక్తంగా శనివారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మేధస్సు కలిగిన హరగోపాల్ ఈ ప్రాంత బిడ్డగా పాలమూరు అన్యాయానికై పోరాడుతున్నారని పేర్కొన్నారు. 28న వనపర్తిలో నిర్వహించే మహాధర్నాతో పాలమూరు ప్రజల చైతన్యం ప్రభుత్వానికి తెలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పాలమూరుకు జరుగుతున్న జలదోపిడీపై పార్టీలకతీతంగా ఉద్యమించాలని టీజేఏసీ చైర్మన్ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి డి.చంద్రయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, టీడీపీ కన్వీనర్ రాములు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మద్దిరాల విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యోసేపులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం



కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లాకొత్వాల్ అన్నారు. శనివారం స్థానిక సద్దలగుండులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సద్దలగుండు, మోతినగర్ ప్రాంతాలకు చెందిన వివిధ పార్టీల యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం పనిచేసి ప్రజల మనన్నలు పొందాలని కోరారు. కులమతాలకు అతీతంగా తమ పార్టీ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చి సుమారు 120మంది చేరినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అక్కడక్కడ పండగలకు దుస్తులు, చీరలు పంచుతూ చప్పట్లు కొట్టించుకుంటున్నాయని విమర్శించారు. తమ హయాంలో ప్రారంభమైన పథకాలను తామే చేశామని టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు. సద్దాం, అంజి, రాజు, మూర్తి, షబ్బీర్, రామాంజనేయులు, మధు తదతరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు ప్రకాష్, డీసీసీ ఉపాధ్యక్షుడు రంగారావు, డీసీసీ జిల్లా ప్రచార కార్యదర్శి బెనహర్, పట్టణ అద్యక్షుడు లక్ష్మన్‌యాదవ్, అనంతరెడ్డి, షబ్బీర్, సుభాస్, ముజీబ్, సలీం పాల్గొన్నారు.

'ప్రతిపక్షాలపై నిందలుమోపే పనిలో సీఎం'



వల్లూరు గ్రామస్తులతో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

జడ్చర్ల టౌన్: అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కి నిందలు వేసే పనిలో సీఎం కేసీఆర్ నిమగ్నమయ్యారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శిచాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర ఎంతో గొప్పదని, తాము ఆ పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నామన్నారు. ఆయన మాట్లాడితే ఒప్పు.. ఇప్పుడు ప్రతిపక్షాలు మాట్లాడితే తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. ఫాంహౌస్ పక్కనున్న కొండ పోచమ్మ ప్రాజెక్టు వద్ద ఎకరాకు పరిహారం రూ.12లక్షలు ఇచ్చి ఉదండాపూర్‌లో రూ.6లక్షలు ఎలా ఇస్తారని, ఉదండాపూర్ సమీపంలో ఉన్న పోలేపల్లి సెజ్‌లో ఎకరాకు రూ.50లక్షలకు అమ్ముతూ.. రైతులకు ఎందుకు తక్కువ ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇదెక్కడిన్యాయమని నిలదీస్తే ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని నిందలు వేస్తారన్నారు. రైతులకు సరైన పరిహారం ఎకరాకు రూ.20లక్షలు ఇవ్వాల్సిందేనన్నారు. ఉమ్మడి జిల్లాలో రూ.వెయ్యికోట్లు కేటాయిస్తే అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయని.. వెంటనే నిధులు కేటాయించి పూర్తిచేయాలన్నారు. గోదావరి జలాల వినియోగ అథారిటీ వేయమని అడుగుతున్నా స్పందించటంలేదని, కృష్ణాజలాలు తక్కువగా ఉన్నాయని, గోదావరి జలాలతోనే ప్రాంతాలన్ని సస్యశ్యామలం అవుతాయని గుర్తుంచుకోవాలన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న నాలుగు గ్రామాల ప్రజలకు అండగా ఉండి న్యాయం చేయిస్తామని స్పష్టం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఈర్లనర్సింహా, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, వెంకటయ్య, అంజయ్యానాయక్ ఉన్నారు.

ధైర్యంగా ఉండండి..

'పాలమూరు' ఎత్తిపోతలలో భూములు కోల్పోతున్న వల్లూరు, ఉదండాపూర్ గ్రామస్తులు, రైతులు ధైర్యంగా ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. శనివారం సాయంత్రం ఆయన రెండు గ్రామాల్లో పర్యటించి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండు గ్రామాల్లోనూ రైతులను బెదిరించి సంతకాలు సేకరిస్తున్నారని, పింఛన్లు తొలగిస్తామని చెబుతున్నారని, అయిష్టంగానే భూములు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు ఇచ్చే వరకు భూములు ఇవ్వద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు జనార్దన్‌రెడ్డి, బీకేఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి తదితరులున్నారు.



వెండితెర



నాగర్‌కర్నూల్‌లో

రవి: జయ జానకి నాయక
రామకృష్ణ:నేనే రాజు నేనే మంత్రి
రమణ: లై

స్పోర్ట్స్ డేపై ఆర్డీఓ సమీక్ష సమావేశం

నాగర్‌కర్నూల్‌టౌన్: ఈ నెల 29న ప్రముఖ హాకీ క్రీడాకారు డు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించే నేషనల్ స్పోర్ట్స్ డేపై ఆర్డీఓ శ్రీనివాసులు శనివారం కలెక్టరేట్‌లో సం బంధిత అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీహె చ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే అథ్లెటిక్స్ గేమ్స్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ అంశాలపై క్రీడలు నిర్వ హించడం జరుగుతుందని, పాల్గొనే వారు 29న ఉదయం 8గం టల్లోపు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వారు చదువుతున్న పాఠశాల బోనఫైడ్ సర్టిఫికేట్‌తో రిపోర్ట్ చేయాలని, ఉమ్మడి మహహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొని అథ్లెటిక్స్‌ను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి స్వామి, పాల్గొన్నారు.

40వేల మొక్కలు నాటాలి

నాగర్‌కర్నూల్‌రూరల్ : హరితహరంలో భాగంగా నాగర్‌క ర్నూల్ మండల పరిధిలోని నెల్లికొండ, మంతటి గ్రామాల్లో శనివారం కలెక్టర్ ఈ శ్రీధర్‌తోపాటు జిల్లా అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగామించేందుకు ప్రస్తుత వాతవరణం ఎంతో ఉపయోగకారంగా ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో విధిగా పాల్గొనా లని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లు, రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటా లని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు సుధా కర్‌లాల్, సుధాకర్ రెడ్డి, మొహన్‌బాబు, జెడ్పీటీసీ కొండా మణెమ్మ, ఎంపీపీ బండి శాంతమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనివాసు రెడ్డి, నాగనూలు సర్పంచ్ శాంతమ్మ, ఎంపీటీసీ చంద్రకళ, వెంకట్రాములు, కాశన్న పాల్గొన్నారు.



ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్



నెల్లికొండలో మొక్కలు నాటిన అధికారులు

తెలకపల్లి: ఒక్కో గ్రామంలో 40 వేల మొక్కలను నాటాలని, ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. హరితహారంలో భాగంగా శనివారం మండల పరి.దిలోని అచ్చంపేట రోడ్డులో పర్వతాపూర్ వెళ్లే బీటీ రోడ్డుకిరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. ప్రతి గ్రామంలో 40వేల మొక్కలు నాటాలని, ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయా లని అన్నారు. ఖాళీ ప్రదేశాలు, పొలం గట్లు, గుట్టలు, రోడ్డ కిరువైపులా, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, ఇండ్లు, వీధుల వెంట ఎక్కడ ఖాళీ స్థలమున్న మొక్కలు నాటేందుకు ముం దుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో మంచి సమయమని అన్నారు. ప్రతి గ్రామంలో కూడా ఇంటింటికి మొక్కలు ఇచ్చి నాటాలని ప్రజలకు సూ చించారు. చెట్లే ప్రధాన జీవనాధారమని, అడ వులు అంతరించిపోకుండా కాపాడుకోవాలని కలెక్టర్‌తె లిపారు. కార్యక్రమంలో సర్ప ంచ్ నిర్మలా లక్ష్మారెడ్డి, గౌరా రం సర్పంచ్ బిరుదు సాయిలీల, రాకొండ సర్పంచ్ వనజ, ఉపాధి హమీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

నాటిన మొక్కను బతికించాలి

తాడూరు: మండల కేంద్రం లో ని కస్తూర్బా నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు శనివారం ఎంపీపీ సుధారాణి, స్థానిక సర్పంచ్ యార సుజా తల ఆధ్వర్యంలో అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా రోడ్లకిరువైపులా గుంతలు తీయించామని, తీయించిన గుంతల్లో ఒకేసారి దాదాపు 400లకు పైగా మొక్కలు నాటించినట్లు తెలిపారు. నాటిన మొక్కలను బతి కించేందుకు తగిన ఏర్పాట్లు కూడా చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి, ఈఓపీఆర్డీ సురేందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎస్ఐ కన కయ్య, తహసీల్దార్ డి.చంద్రశేఖర్, ఏపీఓలు చంద్ర సిద్ధార్థ,ఈశ్వర్, వైద్యాధికారి జంప్లానాయక్, పంచాయతీరాజ్ ఏఈ ఉపేందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారంపై నిర్లక్ష్యం

తెలకపల్లి: హరితహారాన్ని పూర్తిగా నిర్ల క్ష్యం చేస్తున్నారని బీఎస్పీ తాలుకా కార్యదర్శి ఆర్.మల్లేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభు త్వం అధికంగా ఖర్చు పెట్టి వన నర్స రీల ద్వారా మొక్కలు పెంచుతున్నారు. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ గ్రామంలో కూడా మొక్కలు నాటడం లేదు. అధికారులు, ఈజీఎస్ సిబ్బంది కూడా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నాటిన మొక్క లనైనా సంరక్షించాల్సిన బాధ్యత ఉందని, అధికారులు ఇప్పటికైనా స్పందించి మొక్కలు వృథాగా వేయ కుండా నాటే చర్యలు చేపట్టాలని కోరారు.

ఏకదంతునికి ఏఎస్పీ అనసూయ పూజలు



వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఏఎస్పీ

నాగర్‌కర్నూల్ క్రైం: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్ర వారం జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రతిష్టించిన సురక్షా గణనాథుడికి అడిషనల్ ఎస్పీ అనసూయ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి చక్కని గుర్తింపుగా ఈ పండ గను చేసుకోవడం అనాదిగా వస్తున్న ఆచారమని ఆమె చెప్పారు. ప్రతిఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రవీణ్‌కుమార్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, పురుషోత్తం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బంగారు భవిష్యత్‌కు విద్యార్థి దశ కీలకం



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు

తాడూరు: విద్యార్థి దశ బంగారు భవిష్యత్‌కు కీలకమైనదని ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాలలో డ్రగ్స్ వినియోగంతో కలిగే అనర్థాలపై నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సమాజంలో ఉన్న చెడువైపు కాకుండా మంచివైపు పయనించి తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలు, వారి ఆశయాలను నెరవేర్చేలా బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ కవిత, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వేముల శేఖరయ్య, అధ్యాపకులు విజయలక్ష్మి, మురళీకృష్ణ, ఈశ్వర్, శ్రీధర్‌రెడ్డి, సత్యం, కల్పన, ఎక్సైజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తూడుకుర్తిలో అన్నదానం



వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిధిలోని తూడుకుర్తిలో ఏర్పాటు చేసిన దేవాస్థాన వినాయక మండసం వద్ద శనివారం భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 500ల మందికి ఈ అన్నదానాన్ని వినియోగించుకు న్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు మధుసూదన్ రెడ్డి, రంగారావు, శంకర్, సుదర్శన్, కరుణాకర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించాలి

కందనూలు : పట్టణలోని శ్రీనగర్‌కాలనీలోని ఓ వీధిలో చెట్లను కొట్టి, నివాసాలలో ఉన్న చెత్తను తెచ్చి రోడ్డు పక్కన వేయడంతో డంపింగ్ యార్డులా మారిందని స్థానికులు అంటున్నారు. నగరపంచాయతీ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



నెల్లికొండలో వినాయకుని విగ్రహం వద్ద పుజలు చేస్తున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి

నాగర్‌కర్నూల్‌రూరల్ : మండలంలోని ఊరూరా శుక్రవారం వినాయక చవితి పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కొండ మణ్ణెమ్మ గగ్గలపల్లిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తూడుకూర్తిలో ఎంపీపీ బండి శాంతమ్మ వినాయక చవితిలో పాల్గొన్నారు. ఆయా వినాయక మండపాల వద్ద ఊండ్రాల పాయసం పంపిణీ చెశారు.

తెలకపల్లి: వినాయక చవితి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో గణనాథులు పూజలందుకుంటున్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు అన్నిగ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో విఘ్నేశ్వరులు కొలువుదీరారు. యువజన సంఘాలు, భక్తబృందాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పూజలు చేస్తున్నారు. పూజారులు నాగ భూషణయ్య, శ్రీకాంత్‌శర్మలు ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు చేసి వినాయక చవితి విశిష్టతను భక్తులకు వివ రించారు.

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.





మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతివనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యం ఉన్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) ఐ.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్య విధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?




N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.



అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:

8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.


అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** n వ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ప్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b




దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



ఆకట్టుకున్న పోలీసుల కవాతు

నాగర్‌కర్నూల్ క్రైం: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నాగర్‌కర్నూల్ పోలీసులు శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కవాతు పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. స్థానిక పోలీసుస్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతును డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. రామాలయం వీధిగుండా సంతబజార్, రవీంద్ర టాకీస్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం ముందునుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. వినాయక చవితి పండగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ర్యాలీలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎస్‌ఐలు, పోలీసులు పాల్గొన్నారు.



ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్

- జిల్లాకు 1.25 కోట్ల మొక్కలు లక్ష్యం
- ఇప్పటివరకు నాటింది 70.27 లక్షలు
- అన్నిశాఖలు భాగస్వాములు కావాలి
- కలెక్టర్ ఈ.శ్రీధర్



సమావేశంలో సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీధర్



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ టౌన్: హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేయాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో హరితహారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాకు 1.25 కోట్ల మొక్కలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 56.22 శాతంతో 70.27 లక్షల మొక్కలు నాటి రాష్ట్రంలో 15 స్థానంలో ఉన్నామని తెలిపారు. అయితే పలు శాఖలు నాటిన మొక్కలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతోపాటు కేవలం 32.73 లక్షల మొక్కలను జియో ట్యాగింగ్ చేయడంతో రాష్ట్రంలో జిల్లా 19వ స్థానంలో ఉందన్నారు. అధికారులు స్పందించి ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేస్తే జిల్లా స్థానానికి చేరుకుంటుందన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాల్లో పోలీస్, వైద్యారోగ్య శాఖ మినహా మిగతా శాఖలు పూర్తి చేయడంలో విఫలమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున మిగిలిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఓ సుధాకర్, డీఆర్వో మధుసూదన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇదే అనువైన వాతావరణం

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున హరితహారంలో మొక్కలు నాటేందుకు అనువైన సమయం ఇదేనని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. శనివారం జిల్లా అధికారులతో కలిసి బిజినేపల్లి మండలం వట్టెం గ్రామంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు కృషిచేయాలని సూచించారు. ఈ ఒక్కరోజే జిల్లాలో 3లక్షల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశామని, అవి కూడా జిల్లాలోని ప్రధాన రహదారుల వెంబడి నాటామన్నారు. తిమ్మాజిపేట నుంచి నాగర్‌కర్నూల్ వరకు, నాగర్‌కర్నూల్ నుంచి కొల్లాపూర్ వరకు రోడ్డుకిరువైపులా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసిన రేషన్, గ్యాస్ డీలర్లను కలెక్టర్ అభినందించారు. అలాగే కేజీబీవీ విద్యార్థులతో మొక్కలు నాటించడంపై విద్యాశాఖ అధికారులను మెచ్చుకున్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సుధాకర్, పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్‌రెడ్డి డీఎస్‌ఓ మోహన్‌బాబు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న అధికారి

తిమ్మాజిపేట(నాగర్‌కర్నూల్): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డిప్యూటి డీఎంహెచ్‌ఓ వెంకటయ్య తనిఖీ చేశారు. ముందుగా ఆస్పత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బంది, వైద్యుల హాజరును చూశారు. అనంతరం మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. 95 శాతం వ్యాక్సినేషన్ పూర్తయిందని సూపర్‌వైజర్ గౌస్ వివరించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

కార్మికుల హక్కులను కాపాడుకుందాం

కొల్లాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు పి.అరుణ్‌కుమార్, జిల్లా రైస్, ఆయిల్ మిల్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం వారు కొల్లాపూర్ పట్టణంలోని మాధవస్వామి దేవాలయ ఆవరణలో రైస్, ఆయిల్ మిల్ కార్మికులతో సమావేశమయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న 40 కోట్ల మంది కార్మికుల సంక్షేమాన్ని కేంద్రప్రభుత్వ హరించే విధంగా వ్యవహరిస్తోందని, 44 కార్మికచట్టాలను సవరించి 4 కోడ్‌లుగా వర్గీకరించేందుకు కుట్ర జరుగుతోందని విమర్శించారు. అదేగనక అమలైతే 17 కోట్ల మంది కార్మికులు ప్రత్యక్షంగా, మిగతావారు పరోక్షంగా నష్టపోతారని, 5 కోట్లమందికి కనీస జీవనభద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలోకార్మిక సంఘం నాయకులు బషీర్, లాలయ్య, వెంకటేష్, ఎల్లేష్, అబ్దుల్, యాదయ్య, శివారెడ్డి, మైనొద్దీన్ పాల్గొన్నారు.

వంగూరులో 3.4 సెం.మీ. వర్షం

వంగూరు: మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. నెలరోజుల నుంచి కళ్లుకాయలు కాసేలా ఎదురుచూసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో 3.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జిల్లాలో ఇదే మొదటిసారి. ఎండుదశలో ఉన్న పత్తిపంటలు ప్రాణం పోసుకున్నాయి. దీంతో రైతులు ఎరువులు వేస్తూ కలుపు తీస్తూ కనిపించారు.

కందనూలుకు ఆధునిక సైన్స్ ప్రయోగశాల

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: పాఠశాల స్థాయి నుంచి విజ్ఞానశాస్త్ర అధ్యయనంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు భారత ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రణాళికలో భాగంగా అటల్ టింకరీ ల్యాబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో రూ.20లక్షలతో అన్ని వసతులతో కూడిన ఆధునిక ప్రయో గశాలలు ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించింది. ఈ పథకానికి దరఖాస్తు చేరుకునే పాఠశాలల్లో 400మంది విద్యార్థులతోపాటు 1500 అడుగుల ఖాళీ స్థలం ఉండాలి. జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు ఇందుకు అనువుగా ఉన్నాయి. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలనుకునే ఉపాధ్యాయులు ఆగస్టు 31 వరకు www.niti.gov.in వెబ్‌సైట్‌లో చూడాలని డీఈఓ జనార్దన్‌రావు తెలిపారు. ఈ పథకం వర్తిస్తే ఐదు సంవత్సరాలు వరుసగా పది లక్షలతో ప్రయోగానికి అవసరమైన పరికరాలు కొనుగోలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి సెల్ : 9989921105 సంప్రదించాలని కోరారు.

డిండికి నీళ్ల తరలింపు ఆపండి : సీపీఎం



మాట్లాడుతున్న వర్ధం పర్వతాలు

అచ్చంపేట రూరల్: నార్లాపూర్ రిజర్వాయర్ నుండి డిండి ప్రాజెక్టుకు నీళ్ల తరలింపును ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సాగునీరు అందించాకే డిండికి అవకాశం కల్పించాలన్నారు. శనివారం అచ్చంపేటలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పర్వతాలు మాట్లాడుతూ.. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు ఇవ్వకుండా ఇతర జిల్లాకు తరలించుకపోవడం సరైంది కాదన్నారు. నిర్మాణం చివరి దశలో ఉన్న నార్లాపూర్, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, చంద్రసాగర్ నుండి అమ్రాబాద్‌కు, తుమ్మెన్‌పేట నుంచి బల్మూర్‌కు ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఈనెల 28న నిర్వహించే ధర్నాలో సీపీఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు దేశ్యానాయక్, మహేందర్, శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

ఏకదంతుడికి ఊరూరా పూజలు

- వినాయక చవితి సంబరాలు షురూ..
- వీధుల్లో కొలువుదీరిన గణపయ్యలు



తెలకపల్లి : గౌరారంలో కొలువుదీరిన గణపతి



నాగర్‌కర్నూల్‌లో పూజలందుకుంటున్న గణేషుడు

కందనూలు: వినాయక చవితి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం అందమైన మండపాల్లో కొలువుదీరిన గణనాథుడు నిత్య పూజలందుకుంటున్నాడు. పలు యువజన సంఘాల నాయకులు ఈ ఏడాది కూడా ఆకట్టుకునేలా మండపాలను రూపొందించారు. కళ్లు మిరివిట్లు గొలిపేలా విద్యుత్ దీపాలను అలంకరించారు. భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వాటిని వీక్షించారు.

పట్టణంలో 200కి పైగా విగ్రహాలు

పట్టణంలో ఈ ఏడాది సుమారు 200 పైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. జిల్లాలో లెక్కకుమించి గణపయ్యలు కొలువుదీరారు. వివేకానంద యువక బృందం ఆధ్వర్యంలో పట్టణంలోనే అతిపెద్ద మట్టి గణపతిని నిలబెట్టారు. అలాగే మార్కెట్‌యార్డు శివాలయం వద్ద వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో భారీ గణేష్‌ను ప్రతిష్ఠింపజేశారు. ఫ్రెండ్స్ యువజన సంఘం వారు ఏర్పాటుచేసిన మండపం ఆకట్టుకునేలా ఉంది. అలాగే హౌసింగ్‌బోర్డు కాలనీ, ఈశ్వర్ కాలనీ, ఎర్రగడ్డ, సంతబజార్, పోలీస్ లైన్‌లో ఏర్పాటుచేసిన మండపాలు చూడముచ్చటగా ఉన్నాయి. వకాస భారతీ నాయకులు 300 మట్టి విగ్రహాలను తయారు చేయించి జెడ్పీటీసీ కొండా మణెమ్మ చేతుల మీదుగా పంపిణీ చేయించారు.



గణేష్‌తో ఓ సెల్ఫీ

హలో సాక్షి..
అచ్చంపేట : 9440032423,
అచ్చంపేట రూరల్ : 9440821061
పదర : 9010719443,
లింగాల : 9951584583
ఉప్పునుంతల : 9441302253
బల్మూర్ : 9490142765
మన్ననూర్ : 9505507685,
అమ్రాబాద్ : 9490046935

చిరుజల్లులకే చిత్తడి


కంసానిపల్లిని వీధిలో బురదమయమైన రోడ్డు

అచ్చంపేట: ఉప్పునుంతల మండలం కంసానిపల్లిలోని రోడ్డు చిరు జల్లులకే చిత్తడిగా మారుతున్నాయి. గురువారం కురిసిన కొద్దిపాటి వర్షానికి ఈ రోడ్డు ఇలా మారింది. కనీసం నడవలేని పరిస్థితి ఉంది. మరమ్మతు చేయించడానికి సర్పంచ్ చొరవ తీసుకోవాలి.

– శ్రీనివాసులు, కంసానిపల్లి, ఉప్పునుంతల మండలం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

పిల్లర్లకే పరిమితం

- పాఠశాలల్లో అసంపూర్తిగా అదనపు గదుల నిర్మాణం
- కొన్నేళ్లుగా 'సా'గుతున్న నిర్మాణ పనులు
- పట్టించుకోని అధికారులు

అచ్చంపేట: నియోజకవర్గంలోని పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా గదులు లేకపోవడంతో ఉపాధ్యాయుల ఆరుబయట చెట్ల కింద విద్యాబోధన చేస్తున్నారు. అచ్చంపేట ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలల్లో గదుల కొరత ఉంది. సింగారంలో ఏడేళ్ల, బల్మూర్ మండలం తుమ్మన్‌పేటలో 8ఏళ్లుగా ఆదనపు గదులు పనులు పునాదులు దాటలేదు. మూడు ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. ఉప్పునుంతల మండలం తిర్మలాపూర్‌లో ఆదే పరిస్థితి.


బల్మూర్ మండలం తుమ్మన్‌పేట పీఎస్‌లో..


పదర మండలం మారడగు పాఠశాలలో..

సర్వశిక్షా అభియాన్ పథకం కింద..

2015–16లో సర్వశిక్షా అభియాన్ పథకం కింద పాఠశాలల అదనపు గదుల నిర్మాణం, ప్రధానోపాధ్యాయుడి గదుల నిర్మించడానికి ఒక్కో భవనానికి రూ.6.50లక్షల చొపున 25 భవనాలకు రూ.కోటి 63లక్షలు మంజూరయ్యాయి. ఇవీ నేటికీ ఎక్కడ పూర్తి కాలేదు.

వివిధ పాఠశాలల్లో..

అచ్చంపేట మండలం సింగారం యూపీఎస్‌లో, బల్మూర్ మండలం తుమ్మేన్‌పేట ప్రాథమిక పాఠశాలలో, ఉప్పునుంతల మండలం తిర్మలాపూర్ ప్రాథమిక పాఠశాలలో, పదర మండలం మారడుగు పాఠశాలలో, అమ్రాబాద్ జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో, అమ్రాబాద్ జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం అసంపూర్తిగానే వదిలేశారు. నిధులు మంజూరు చేసినా పనులు ముందుకు సాగడం లేదు. దాంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

న్యూస్ బాక్స్

తెగళ్లను నివారిస్తే అధిక దిగుబడులు


రైతులతో మాట్లాడుతున్న ఏఈఓ రజియాబేగం

అమ్రాబాద్: తెగుళ్లను నివారిస్తే అధిక దిగుబడులు వస్తాయని ఏఈఓ రజియాబేగం సూచించారు. శనివారం అమ్రాబాద్, ఎమిరెడ్డిపల్లి, జంగంరెడ్డిపల్లి గ్రామాల శివారుల్లో సాగు చేసిన పత్తిపంటలను పరిశీలించారు. ఏ ఎరువులు వాడుతున్నారు. ఏయే మందులు పిచికారి చేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. రసం పీల్చే పురుగు నివారణకు మోనోకోట్‌ఫాస్, ఎసిఫేట్ మందును తగినన్ని నీళ్లల్లో కలిపి పిచికారి చేయాలని సూచించారు.

గిరిజనులకు ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలి

బల్మూర్: ఏజెన్సీ గ్రామాల్లోని గిరిజనులకు ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలని ఏజెన్సీ సంఘం కన్వీనర్ రాములు కోరారు. శనివారం డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు రాజేష్, రాజేశ్వర్, అరుణ్, చందర్, దేవరాజ్, పాల్గొన్నారు.

హిందువాహిని మండల కమిటీ ఎన్నిక

పదర: స్థానిక శివాలయంలో శనివారం హిందువాహిని మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్మ సతీష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా శివ యాదవ్, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్‌చారి, రాజు యాదవ్, మహేష్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అరవింద్, శ్రీనివాసులు, అనిల్‌కుమార, అయోధ్య, రాఘవేందర్, శరత్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్‌లో..

మన్ననూర్: స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో హిందువాహిని గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలం అరవింద్, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్, ప్రధానకార్యదర్శిగా రమణ, కార్యదర్శిగా యాదగిరితో సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అరవింద్, శ్రీనివాసులు, శంకర్‌జీ, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచితేనే మానవజాతికి మనుగడ


రాయిచెడ్‌లో రోడ్డు వెంట మొక్కలు నాటుతున్న ఎంపీపీ తిప్పర్తి అరుణ తదితరులు

ఉప్పునుంతల: వాతావరణ కాలుష్యం పెరిగిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణవాయువును అందించే మొక్కలను విరివిగా పెంచితేనే భవిషత్తులో మానవజాతికి మనుగడ ఉంటుందని ఎంపీపీ తిప్పర్తి అరుణ నర్సింహరెడ్డి అన్నారు. శనివారం హరితహారంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రాయిచేడ్ నుంచి శ్రీశైలం–హైదరాబాద్ రోడ్డుకు ఇరువైపులా ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు లక్ష్మణ్‌రావు, సుదర్శన్‌రెడ్డి, మీనమ్మ, నరేందర్, సుదర్శన్‌గౌడ్, తిప్పర్తి నర్సింహరెడ్డి. భగవంతు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి


అమ్రాబాద్: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అమ్రాబాద్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేవరకు పోరాటం చేయాలని ఈ కార్యక్రమంలో అందరూ బాగస్వాములు కావాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకుడు జహంగీర్ సూచించారు. స్థానిక ఎమ్మార్సీలో శనివారం పెన్షన్ విద్రోహదినం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శంకర్, మోతీరాం, పాండయ్య, తిరుపతి, రాంజీ, దశరథం తదితరులు ఉన్నారు.

ఏటీఎం కార్డు వినియోగంపై విద్యార్థులకు అవగాహన

బల్మూర్: నెట్ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా ఏటీఎం కార్డుల వినియోగంపై శనివారం బల్మూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక ఆంధ్రాబ్యాంకు ఏటీఎం వద్ద విద్యార్థులకు క్యూ పద్ధతిలో పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, బానుచందర్, గోపి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

లోకల్ వాయిస్

నూతన బస్టాండ్ నిర్మించాలి



పదర: నూతనంగా ఏర్పాటు చేసిన పదర మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి. మండలంలోని గ్రామాల ప్రజలు బస్టాండ్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. చెట్ల కింద, ఆరు బయట ఎండలో నిల్చుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– జబ్బు కల్యాన్ యాదవ్, పదర

సీసీ రోడ్డు ఏర్పాటు చేయండి



పదర: స్థానిక రెండో వార్డులో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలి. చినుకు పడితే చాలు రోడ్డు బురదమయంగా మారుతుంది. నడవడానికి కూడా వీలు లేకుండా ఉంది. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– ప్రేమ్‌కుమార్, పదర

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



అచ్చంపేటలో

సాయిరాం : జయ జానకి నాయక

సత్యలక్ష్మి : అర్జున్‌రెడ్డి



గ్యాస్ సమాచారం

అచ్చంపేట రూరల్: భారత్ గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 24న బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సోమవారం సరఫరా చేస్తారు. వినియోగదారులు తమ సెల్‌ఫోన్ ద్వారా 9440156789 నంబర్‌కు డయల్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ తెలిపారు.

మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మండలస్థాయి క్రీడాకారులను ఎంపిక చేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులను నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం, ఎంఈఓ చందునాయక్, జీహెచ్‌ఎం అనసూయదేవి, కౌన్సిలర్ జయ అభినందించారు. డివిజన్ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో పీడీ స్వరూప, పీఈటీలు భీమయ్య, మల్లయ్య, వెంకటేష్, రమేష్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ తులసీరాం

కొనసాగుతున్న సమగ్ర భూసర్వే

లింగాల: మండలంలోని వివిధ గ్రామాల్లో సమగ్ర భూ సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సర్వేతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తహసీల్దార్ శరబందు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్వే వివరాలు తెలిపారు. ఈ సర్వేలో వీఆర్వోలు, వీఆర్‌ఏలు రైతుల సమక్షంలో వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.



అవుసలికుంటలో సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

Zone Guide

నేడు జర్నలిస్టులకు శిక్షణ

అచ్చంపేట రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ఆదివారం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ప్రెస్‌క్లబ్ అచ్చంపేట మండల కన్వీనర్ రేసోజు సాయిబాబు, సహాయ కార్యదర్శి పదర బాల్‌రాజు, ప్రచార కార్యదర్శులు గండు శ్రీనివాస్‌గౌడ్, రవి, రామలింగయ్య, ఉపాధ్యక్షుడు బాలీశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

29న కళాకారుల సమావేశం

లింగాల: ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా ఈనెల 29న నాగర్‌కర్నూల్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్, ప్రధానకార్యదర్శి లింగస్వామి తెలిపారు. అలాగే 30న హైదరాబాద్‌లో సమావేశం ఉంటుందని తెలిపారు. కళాకారులందరూ హాజరు కావాలని కోరారు.

30న ఇంటర్వ్యూలు

లింగాల: ఎస్సీ కార్పొరేషన్ పథకంలో స్వయం ఉపాధి పథకాలను నెలకొల్పేందుకు ఈనెల 30న లబ్ధిదారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకట్‌ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హాజరు కావాలని తెలిపారు.



అచ్చంపేటరూరల్: సాయినగర్‌లో..



లింగాలలో..



అమ్రాబాద్ అమరేశ్వరాలయంలో..

- కొలువుదీరిన గణనాథులు
- భక్తుల ప్రత్యేక పూజలు

వేడుకగా వినాయక చవితి

అచ్చంపేట/అచ్చంపేటరూరల్/లింగాల/అమ్రాబాద్/బల్మూర్/ఉప్పునుంతల/మన్ననూర్: అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమలలో శుక్రవారం ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రాలతో కూడిన టీపీవంటలు చేసి నైవేద్యాలు సమర్పించారు. యువజన సంఘాలు, భక్త మండలి, వర్తక, వ్యాపార, యువకులు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో గణనాథులను ప్రతిష్ఠించారు. రంగురంగుల విద్యుత్ దీపాల నడుమ ఆకర్షణీయమైన గణపయ్యలను ఆయా కాలనీలలో నెలకొల్పారు.



అచ్చంపేట: రాంరహీం యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మట్టి వినాయకుడు

వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక వినాయకుల వద్ద భక్తులు శనివారం రెండవ పూజలు నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలోని వివిధ కాలనీలు, మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. యువజన సంఘాలు, వర్తక, వ్యాపార, వివిధ పార్టీల ఆధ్వర్యంలో గణనాథులను ప్రతిష్ఠించారు. ఎవరికి వారే ధీటుగా మండపాల అలంకరణను చేశారు. కొందరు యువకులు మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. శనివారం రెండోరోజు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే ఆయా మండలాల్లో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకున్నారు.



బల్మూర్‌లో..



ఉప్పునుంతల బీసీ కాలనీలో..



మన్ననూర్: దోమలపెంటలో..

ఇంటర్వ్యూ

అప్రమత్తంగా ఉండాలి

ప్రశాంత్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యుడు, పదర

(అంశం : సీజనల్ వ్యాధులు)



పదర: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు ప్రశాంత్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: వర్షాకాలంలో ఎలాంటి వ్యాధులు వస్తాయి.?

జవాబు: అతిసారా, మలేరియా, డెంగీ తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

ప్రశ్న: పీహెచ్‌సీ పరిధిలో ఎన్ని సబ్‌సెంటర్లు ఉన్నాయి. వాటిలో సరిపడా మందులు ఉన్నాయా.?

జవాబు: మొత్తం పది సబ్‌సెంటర్లు ఉన్నాయి. సరిపడా మందులు ఉన్నాయి.

ప్రశ్న: స్థానిక పీహెచ్‌సీలో ఎన్ని కాన్పులు చేశారు.?

జవాబు: ఈనెలలో ఇప్పటివరకు 10 కాన్పులయ్యాయి. కాన్పులు చేయించుకున్న మహిళలకు కేసీఆర్ కిట్లు అందజేశాం.

ప్రశ్న: ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల ఆరోగ్యం పట్ల ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు: ఏజెన్సీ ప్రాంతంలోని చెంచుపెంటలు, తండాలతో పాటు అన్ని గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. ఆశా కార్యకర్తల ద్వారా క్లోరిన్ మాత్రలు అందజేశాం.

కుక్కలదాడిలో దుప్పి మృతి

అమ్రాబాద్: అడవి నుంచి మేత కోసం పంట పొలాలకు వచ్చిన ఓ దుప్పి కుక్కల దాడిలో మృత్యువాతపడింది. ఈ సంఘటన పదర మండలం ఇప్పలపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఇప్పలపల్లి గ్రామ సమీపంలోని అడవి నుంచి శుక్రవారం పంట పొలాలకు వచ్చిన దుప్పిని ఊర కుక్కలు దాడి చేసి గాయపర్చాయి. గమనించిన యువకులు అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. సెక్షన్ ఆఫీసర్ కాశన్న, బీట్ ఆఫీసర్ రాంబాబులు సిబ్బందితో వెళ్లి గాయపడిన దుప్పిని వాహనంలో అమ్రాబాద్ పశువుల ఆస్పత్రికి తరలించి వైద్యసేవలు నిర్వహించారు. పరిస్థితి విషమించి మృతి చెందింది. దీంతో దుప్పిని అడవిలో దహనం చేశారు.

బీజేపీ, బీజేవైఎం కార్యవర్గ సమావేశం

అమ్రాబాద్: మండల కేంద్రంలో శనివారం బీజేపీ, బీజేవైఎం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన బీజేవైఎం జిల్లా కార్యవర్గసభ్యుడు శ్రీనివాసులుయాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శంకర్‌జీ, గోలీ లింగం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అచ్చంపేట రూరల్: స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న దంచుకం వెంకటయ్య(48) గుండెపోటుతో మృతి చెందడంతో శనివారం నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం, కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రతి కుటుంబానికి శుద్ధిచేసిన తాగునీరు

ఉప్పునుంతల: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న మిషన్ భగీరథ పథకంలో ప్రతి కుటుంబానికి శుద్ధిచేసిన తాగునీటిని సరఫరా చేస్తామని ఎంపీపీ తిప్పర్తి అరుణ నర్సింహరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిర్మలాపూర్‌లో మిషన్ భగీరథ నిధులు రూ.15.80లక్షలతో 60వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ పనులకన్నామె భూమిపూజ చేశారు. మండలంలో మిషన్ భగీరథలో మంజూరైన ట్యాంకులు, గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ల పనులు డిసెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ మహేష్, నాయకులు తిప్పర్తి నర్సింహారెడ్డి, రవీందర్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

అదనపు బస్సు సర్వీసు వేయాలి



కోడేరు: వనపర్తి ఆర్టీసీడిపో నుంచి రేమద్దుల వయా సింగాయిపల్లి మీదుగా కోడేరుకు అదనపు బస్సు సర్వీసు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఒకే బస్సు నడవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ టాప్‌పై ప్రయాణించి ఇబ్బందులకు గురవుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

లక్ష్యం నెరవేరేనా?

- పక్కాగా అమలుకాని హరితహారం
- నాటిన మొక్కలను వదిలేసిన వైనం
- ఎండుముఖం పట్టిన మొక్కలు

కోడేరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం పథకం మూడో విడత లోనైనా ఆశయం పూర్తయ్యేనా అంటూ పలువురు గ్రామీణ ప్రజలు చర్చించుకుంటున్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో సీఎం కేసీఆర్ ప్రారంభించిన హరితహారం పథకం గతంలో ఆశించినస్థాయిలో హరితహారం లక్ష్యం నెరవేరలేదు. ఈ పథకం కింద రెండు విడతలుగా నాటిన మొక్కలను సంరక్షించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపకపోవడంతో వెచ్చించిన లక్షలాది రూపాయలు వృథా అయిందని వాపోతున్నారు. మొక్కల పెంపకంపై ప్రభుత్వ ఆశయం మంచిదైనా ఆచరణలో పకడ్బందీగా అమలుపర్చకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోయి మొక్కల చుట్టూ ఏర్పాటు చేసిన కంచెలు మాత్రమే కనిపిస్తున్నాయి. మండలంలో మొదటి, రెండో విడతలో దాదాపు రూ.8లక్షల మొక్కలను మండలంలోని వివిధ గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పొలంగట్లపై నాటారు. వాటిని సంరక్షించడంలో అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో పూర్తిగా ఎండిపోయి నిరుపయోగంగా మారాయి.

ప్రస్తుతం ఎక్కడెక్కడ నర్సరీలు..

ప్రస్తుతం మండలంలోని జనుంపల్లి, కోడేరు,మాచుపల్లి, ఎత్తం, ముత్తిరెడ్డిపల్లి, నాగులపల్లి గ్రామాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితహారం మొక్కలను పెంచుతున్నారు. ఒక్కొక్క నర్సరీలో లక్ష మొక్కలను పెంచాలనే ఉద్దేశంతో మొక్కలునాటారు. కానుగ, వేప, గుల్మొర, ఉసిరి, జామ, మునగ తదితర చెట్లను పెంచుతున్నారు. కానీ ప్రస్తుతం ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభమైన హరితహారం మొక్కలు నాటే కార్యక్రమానికి ఈ ఐదు నర్సరీల్లో లక్షా 60వేల మొక్కలు మాత్రమే నాటేందుకు పనికి వస్తాయని అధికారులు అంచనాలు వేశారు. 4లక్షల 4వేల మొక్కలు ప్రస్తుతం నాటేందుకు ఉపయోగంలోకి రావడం అధికారులు చెబుతున్నారు.



జనుంపల్లి శివారులో అటవీ శాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న నర్సరీ

అమలు చేసి చూపించాలి

హరితహారం ద్వారా ప్రతి గ్రామంలో 40వేల మొక్కలను నాటేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. ఈ మొక్కలను గ్రామంలోని ప్రతిఒక్కరూ ఇళ్ల ఎదుట, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రైతుల పొలం గట్ల మధ్య పెంచాలని అధికారులు సూచిస్తున్నారు. కనుక మూడో విడతలోనైనా నాటిన మొక్కలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి మొక్కను సంరక్షించుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం



హరితహారం పథకం ద్వారా నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునేలా ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన కల్పిస్తున్నాం. అవసరమైన చోట్ల వాటర్ ట్యాంకుల ద్వారా నీటినందించి వాటిని రక్షించాలని ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచనలు, సలహాలిచ్చాం. మూడో విడత సందర్భంగా ప్రతిఒక్కరూ మొక్కను పెంచేలా చూసుకోవాలని తెలియజెప్పాం.

–రాములు, ఎంపీడీఓ

న్యూస్ బాక్స్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



ఎంఈఓకు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

పెద్దకొత్తపల్లి: కంట్రిబ్యూషన్ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఎంఈఓ శ్రీనివాసులుకు యూటీఎఫ్ ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం 2004లో ప్రవేశపెట్టిన కంట్రిబ్యూషన్ పింఛన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పింఛన్ విధానాన్ని అమలు చేసే వరకు పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఉపాధ్యాయులంతా సంఘటితంగా ప్రభుత్వంపై పోరాటం చేసి పాత పింఛన్ పొందేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, మద్దిలేటి, ప్రభాకర్, సాయిశంకర్ పాల్గొన్నారు.

రెవెన్యూ, రైతు సమగ్ర సర్వే

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో పెంట్లవెల్లిలోని పలు కాలనీల్లో తిరిగి రెవెన్యూ, రైతు సమగ్ర సర్వేను చేశారు. అదేవిధంగా భూములు కోల్పోయిన వారి పేర్లను, వారి వారసత్వ పేర్లను నమోదు చేయడానికి పెంట్లవెల్లిలో ఇంటింటికి తిరిగి రైతు సమగ్ర సర్వే నిర్వహించారు. ఇంకా ఎవరైనా సర్వేలో లేని వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి వివరాలు వెల్లడించాలని తహసీల్దార్ తెలిపారు. పరిశీలనలో ఆర్‌ఐ హన్మంతు, గోవింద్, వీఆర్‌ఓ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయాలి

కొల్లాపూర్‌రూరల్: ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కుడికిళ్ల పాఠశాలను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో సర్వే చేశారు. పాఠశాలలో మూత్రశాలలు శుభ్రంగా ఉండటం లేదని అన్నారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. అనంతరం పాఠశాల ఎస్ఎఫ్ఐ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

కొల్లాపూర్: మండలంలోని ఎన్సన్‌బెట్లలో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా మొక్కలు నాటారు. గ్రామంలోని రహదారుల వెంట, ముఖ్యకూడళ్లలో ఎంపీపీ.నిరంజన్‌రావు, జెడ్పీటీసీ హన్మంతునాయక్, సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి రఘుపతిరావు, ఎంపీడీఓ. నాసర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాటిన మొక్కలు సంరక్షించాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. అధికారులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది నిరంతరం మొక్కల సంరక్షణ అంశాలను పర్యవేక్షించాలన్నారు. సిబ్బంది నర్సింహ్మారావు, ఏపీఓ బాబు, సర్పంచ్ చిట్టెమ్మ సూర్యనాయక్, ఏపీఎం గౌస్ పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి: మొక్కలు నాటుతున్న అధికారులు

పెద్దకొత్తపల్లి: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించినప్పుడు హరితహారం విజయవంతం అవుతుందని ఎంపీడీఓ విజయ్‌కుమార్‌శర్మ సూచించారు. మండల కేంద్రంలో బాచారం రోడ్డుకు ఇరువైపులా శనివారం ఉపాధి కూలీలతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు అధికంగా ఉంటే వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తాయన్నారు. ఉపాధి ఈసీ సంతోష్, ఏఈ సురేష్, టెక్నికల్‌అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్‌నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి



పనులను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

కొల్లాపూర్‌రూరల్: మండల పరిధిలోని సింగోటం శ్రీవారి కట్టపై నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జెడ్పీటీసీ హన్మంతునాయక్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం శ్రీవారి సముద్రం కట్ట పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే జనవరి నాటికి పనులను పూర్తి చేయడానికి కృషిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ రఘుపతిరావు, టీఆర్ఎస్ యువ నేత నర్సింహ్మారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాలస్వామి, ఎంపీ.ర హీంపాషా ఉన్నారు.

లోకల్ వాయిస్

పరిహారం ఇచ్చి ఆదుకోవాలి



కోడేరు: గత ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి. పరిహారం కోసం అనేకసార్లు బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. అప్పుడిప్పుడంటూ అధికారులు కాలయాపన చేయడం సమంజసం కాదు. ప్రస్తుతం పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. మా పరిస్థితికి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు.

– సింగోటి, రైతు, కోడేరు

నష్టపరిహారం ఇప్పించాలి



కోడేరు: పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద ఏదుల రిజ ర్వాయర్ ద్వారా భూములు కోల్పోతున్న తమకు భూ నష్ట పరిహారం చెక్కులను వెంటనే ఇప్పించాలి. చెక్కుల పంపిణీలో జాప్యం చేస్తే జరుగుతున్న పనులను కూడా అడ్డుకుంటాం.

–శంకర్‌రెడ్డి, కోడేరు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



కొల్లాపూర్‌లో

వెంకటేశ్వర: జయ జానకి నాయక

సత్యసాయి: నేనే రాజునేనే మంత్రి

విద్యావలంటీర్ల లిస్టు ఇవ్వాలని వినతి

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యా వలంటీర్ల లిస్టుతోపాటు అర్హత పత్రాలను కూడా తెలియజేయాలని సీపీఎం ఆధ్వర్యంలో ఎంఈఓ శ్రీనివాసాచారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఎంమండల కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యావలంటీర్లకు కనీస అర్హత కూడా లేదన్నారు. వలంటీర్ల లిస్టును ఇవ్వాలని ఎంఈఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అశోక్, తారాసింగ్, బాలపీరు, శేఖర్, తదితరులు ఉన్నారు.

ఘనంగా వినాయకచవితి

భక్తి శ్రద్ధలతో పూజలు

కొల్లాపూర్: వినాయకచవితి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అన్ని గ్రామాల్లో వాడవాడనా వినాయకుని విగ్రహాలు ఏర్పాటుచేశారు. శుక్రవారం మంటపాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో వినాయక విగ్రహాలు ఏర్పాటుచేశారు. సాయంకాలం విగ్రహాలకు ప్రతిష్ట పూజలు నిర్వహించారు.శనివారం కూడా ఘనంగా విగ్రహాల వద్ద పూజలు సాగాయి. నాయకులు పూజల్లో పాల్గొన్నారు.

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితిని పురస్కరించుకుని గణనాథులను మండపాల్లో ప్రతిష్టించారు. గణనాథులకు ఉండ్రాళ్లతో పాయసాలు, నైవేద్యాలు చేశారు. గ్రామాల్లో గణనాథులు కొలువుదీరడంతో పండుగ వాతావరణం నెలకొంది. యువకులు ఉత్సాహంతో పూజలు చేస్తున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం వాడ వాడల మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు.



కొల్లాపూర్: వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



పెద్దకొత్తపల్లిలో..

కల్వకోల్ గ్రామంలో శివాజీ యువక బృందం ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద శనివారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో కావాల్సిన మౌలిక ఏర్పాట్ల కోసం తనవంతు ఆర్థికసాయం అందిస్తానని అన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గణేషుడి వద్ద పెద్దకొత్తపల్లికి చెందిన మాధవరెడ్డి శనివారం వినాయకుడి వద్ద పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశా రు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాముడు, సర్పంచ్ విజేయుడు, ఉపసర్పంచ్ వెంకటస్వామి, ప్రతాప్‌రెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంతోపాటు జనుంపల్లి, తీగలపల్లి, బావాయిపల్లి, రాజాపూర్, సింగాయిపల్లి, మాచుపల్లి, నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లిగ్రామాల్లో శనివారం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ప్రతి ష్ఠించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఉత్సవాల సందర్భ ంగా మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్టలో ఘనంగా గణనాథుని ప్రతిష్ట నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని గోప్లాపూర్, మల్లేశ్వరం, పెంట్లవెల్లి, తదితర గ్రామాల్లో వినాయక విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు.గోపి, రఘురాం, డబ్బ రాముడు,నర్సింహ్మ, బాల్‌రాజు, సందీప్,రాజు పాల్గొన్నారు.

Zone Guide

నేడు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమావేశం

కొల్లాపూర్‌రూరల్: మండల పరిధిలోని సింగోటం గ్రామ సమీపంలో రిజర్వాయర్ కట్టపై నియోజకవర్గ స్థాయి మత్స్య శ్రామిక సహకార సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని ఆ సంఘం తాలుకా నాయకులు పెబ్బేటి కృష్ణయ్య, ఆం జనేయులు, ఈదన్నలు తెలిపారు. శనివారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడారు. మత్స్యకారుల సమస్యలను చర్చించడానికి నియోజకవర్గస్థాయి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలోని మత్స్య సహకార సంఘం సభ్యులంతా విధిగా హాజరు కావాలని వారు కోరారు.

పతంజలి నియోజకవర్గ అధ్యక్షుడిగా ప్రభాకర్‌శెట్టి

కొల్లాపూర్‌రూరల్: పతంజలి నియోజకర్గ అధ్యక్షుడిగా ప్రముఖ వ్యాపారవేత్త, పట్టణానికి చెందిన ప్రభాకర్‌శెట్టిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు యోగా సమితి జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ తెలిపారు. శనివారం పట్టణంలోని స్టేడి యం గ్రౌండ్‌లోని పతంజలి యోగా కేంద్రంలో యోగా సభ్యులతో సమావేశం నిర్వహించారు. యోగతో ఆరోగ్యం బాగుపడుతుందని, ఎలాంటి రోగాలు దరిచేరవని తెలిపారు. కార్యక్రమంలో పతంజలి యోగా సభ్యులు పాల్గొన్నారు.

రేపు హరితహారంలో పాల్గొననున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్‌రూరల్: నియోజకవర్గ పరిధిలోని కొల్లాపూర్, పెబ్బేర్‌కు వెళ్లే రహదారి, కొల్లాపూర్ – వనపర్తి జాతీయ రహదారి, కొల్లాపూర్– నాగర్‌కర్నూల్ జాతీయ రహదారిలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గ స్థాయి అధికారులతో కలిసి పాల్గొంటూ 50వేల మొక్కలను ఒకే రోజు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారని నియోజకవర్గ స్పెషల్ అధికారి కృష్ణయ్య తెలిపారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రధాన రహదారులపై మొక్కలు నాటుతూ కంచె కూడా ఏర్పాటు చేస్తారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్లు, సర్పంచ్‌లు, ప్రజలు విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కరపత్రాలు విడుదల

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో శనివారం 98 జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల ఖాజామైనోద్దీన్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు ముంపులో సర్వం కోల్పోయినా ఇంత వరకు తమ దుస్థితిని పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగాలిస్తామని చెప్పి ప్రభుత్వాలు మారుతున్నా ఇంత వరకు ఉద్యోగాలుగానీ, నష్టపరిహారం కానీ ఇవ్వలేదన్నారు. దాదాపు 11వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఏ ప్రభుత్వమూ వీరిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మల్లయ్య, షబ్బీర్, రాముడు పాల్గొన్నారు.

ఘనంగా సోఫీ చమన్ దర్గా గంధోత్సవం

కొల్లాపూర్: పట్టణం సమీపంలోని సోఫీ చమన్ దర్గా గంధోత్సవం శుక్రవారం ఘనంగా సాగింది. పట్టణంలోని జామె మసీద్ ఆఫీసాహెబ్ ఆరీఫ్ షత్తారీ ఇంటి నుంచి గంధోత్సవం భయలుదేరింది. భక్తులు భక్తిశ్రద్ధలతో గంధోత్సవ ఊరేగింపులో పాల్గొన్నారు. యువకులు కవాతు ప్రదర్శనలు చేస్తూ ఉత్సాహంలో వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధులగుండా గంధోత్సవ ఊరేగింపు సాగింది. దర్గా వద్ద ఆరీఫ్‌షత్తారీతో పాటు ఆయన కుటుంబీకులు లాంఛనంగా దర్గాకు ఫాతేహాలు సమర్పించారు. అనంతరం భక్తులు పెద్దసంఖ్యలో తాము తీసుకొచ్చిన గంధం, చాదర్‌ను దర్గాకు అలంకరించి ప్రార్థనలు చేశారు. దర్గా వద్ద భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ అహ్మద్‌ఘోరీ, కాంగ్రెస్ నాయకులు రంగినేని జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని కల్వకోల్‌లో వైద్య సిబ్బ ంది శనివారం రుబెల్లా వ్యాక్సిన్లను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ మౌనిక తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి అనారోగ్యానికి దూ రంగా ఉండాలన్నారు. వెయ్యి మంది విద్యార్థులకు వ్యా క్సిన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. సర్పంచ్ విజేయుడు, వైస్ ఎంపీపీ రాముడు, ఉపసర్పంచ్ వెంకటస్వామి, వైద్య సిబ్బంది భాగ్యమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల పరిధిలోని గోప్లాపూర్‌లో జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో శనివారం రుబెల్లా టీకాలను విద్యార్థినీ, విద్యార్థులకు వేశారు. ఈ టీకాల వేసుకుంటే 9 నెలల 15 ఏళ్లలోపు వారికి తట్టు లాంటి వ్యాధులు రాకుం డా నివారించవచ్చని సూపర్‌వైజర్ నూర్జహాన్ తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నూర్జనహాన్, హెచ్‌ఎం సీతారామరాజు, ఏఎన్‌ఎం సుమిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యాక్సిన్లు వేస్తున్న వైద్య సిబ్బంది

క్రీడలతోనే మానసికోల్లాసం

పెద్దకొత్తపల్లి: విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు సూచించారు. శనివారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి ఓడిపోయిన వారు మళ్లీ గెలుపొందేందుకు ఆటలు ఆడాలన్నారు. మండలంలోని జిల్లా పరిషత్, కస్తూర్బా, గురుకుల పాఠశాలకు చెందిన 14ఏళ్ల విద్యార్థులకు శనివారం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అండర్ –16ఏళ్ల విద్యార్థులకు సోమవారం పోటీలను నిర్వహిస్తామని పీఈటీ లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంఈఓ శ్రీనివాసులు, హెచ్‌ఎం బ్రహ్మాచారి, సర్పంచ్ సుల్తానమ్మ, కుర్మయ్య, పీఈటీలు నరేందర్, విజయ్, లక్ష్మిపతి, సుభాషిని పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆర్టీసీ బస్సు, బొలేరో ఢీ : ఐదు గొర్రెపిల్లలు మృతి

కోడేరు: మండలంలోని ఎత్తం గ్రామ సమీపంలో శనివారం ఆర్టీసీ బస్సు, బొలేరో వాహనం ఢీకొని బొలేరోలో తీసుకెళ్తున్న ఐదు గొర్రెపిల్లలు మృతిచెందాయి. బొలేరో వాహన డ్రైవర్ ఆర్టీసీ డ్రైవర్ అనిల్‌కుమార్‌పై చేయిచేసుకోవడంతో ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు బొలేరో డ్రైవర్ వెంకటేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ జనార్దన్‌రెడ్డి తెలిపారు.

నిరుపయోగంగా మినీ వాటర్‌ట్యాంకు

ఊర్కొండ: మండలంలోని జకినాలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో మినీ వాటర్‌ట్యాంకు నిరుపయోగంగా ఉంది. మరమ్మతులు చేయించి విద్యార్థుల దాహార్తిని తీర్చాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



జకినాలపల్లి పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా మినీ వాటర్ ట్యాంక్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779792

పాసు పుస్తకాల కొరత

నిలిచిన క్రయవిక్రయాలు

తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రైతులు

ఊర్కొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గత కొంత కాలంగా పాసు పుస్తకాలు అందుబాటులో లేవు. మొదట తహసీల్దార్ భూములకు ప్రొసీడింగ్‌లు ఇచ్చిన తరువాత పాసు పుస్తకాలు ఇవ్వాలి. దాంతో రైతులు బ్యాంకుల్లో రుణాలు పొందడం, అమ్మకాలు, కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది. గత కొంత కాలంగా తహసీల్దార్ ప్రొసీడింగ్‌లు ఇస్తున్నా పాసు పుస్తకాల కొరతతో పట్టాదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

భూమిపై హక్కు కోసం..

రైతులకు భూమిపై హక్కు కోసం ప్రొసీడింగ్‌లు ఇచ్చిన వెంటనే పట్టాదారు పుస్తకం, భూమి యజమాని హక్కుపత్రం అందజేయాలి. తహసీల్దార్ సంతకంతో పూర్తి జారీ చేసి బీ1 ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసి ఆర్డీఓ చేత సంతకం చేయించుకుంటే రైతులకు చెల్లుబాటు అవుతుంది. మండలాలలో తహసీల్దార్ కార్యాలయంలో పుస్తకాల కొరత ఏర్పడడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



పట్టాదారు పాసు పుస్తకాలు



ఊర్కొండ తహసీల్దార్ కార్యాలయం

నాలుగు నెలల నుంచి..

మండలంలోని పలు గ్రామాల్లో పాసు పుస్తకాల కొరతతో నాలుగు నెలల నుంచి క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్లు జరగాలంటే భూమి యజమాని హక్కు పుస్తకం ఉండాల్సిందే. ఊర్కొండ మండలంలో 14,308 పట్టా ఖాతాదారులు ఉన్నారు. 400పైగానే ఖాతాదారులు పట్టాదారు పాసు పుస్తకాల కోసం వేచి చూస్తున్నారు.

బ్యాంక్ రుణాల కోసం రైతుల పాట్లు

పట్టాదారు పాసు పుస్తకాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పాసు పుస్తకాలు వచ్చే సరికి గ్రామాల్లోని రైతులు భూములు కొనుగోలు, వారసత్వ విరాసత్‌లు జరిగిన సమయంలో చాలా మంది రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడానికి బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వడం ఆపేస్తారని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు.

రికార్డుల ప్రక్షాళన జరుగుతుండడంతో..

మండలంలోని భూములపై ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల వివరాలు, రికార్డుల ప్రక్షాళన జరుగుతుంది. దాంతో పట్టాదారు పాసు పుస్తకాలు అందుబాటులో లేవు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటాం.



– రాంరెడ్డి, తహసీల్దార్, ఊర్కొండ

న్యూస్ బాక్స్

డిండికి నీటి తరలింపును అడ్డుకుంటాం

కల్వకుర్తిరూరల్: ఉమ్మడి పాలమూరు జిల్లా అవసరాలు, అవకాశాలను కాలరాస్తూ నార్లాపూర్ డిండి ప్రాజెక్టు ద్వారా నల్లగొండ జిల్లాకు అక్రమంగా నీటి తరలింపు ప్రక్రియను అడ్డుకుంటామని అఖిల పక్షం నేతలు హెచ్చరించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం అఖిలపక్ష నాయకులు సమావేశమయ్యారు. ఈనెల 28న కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా రైతులు విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే యడ్మకిష్టారెడ్డి కోరారు. కార్యక్రమంలో బాలస్వామిగౌడ్, గంగాధర్, అంజనేయులు పాల్గొన్నారు.

మంచ్ సమావేశం కరపత్రాలు విడుదల

కల్వకుర్తి: కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సమితి జాతీయస్థాయి సంఘమైన దళిత్ సోషణ్ ముక్తి మంచ్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పరశురాములు కోరారు. శుక్రవారం కల్వకుర్తిలో కరపత్రాల ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో మొట్ట మొదటి సారిగా ఈ సమావేశం జరుగుతుందన్నారు. నాయకులు ఏపీ మల్లయ్య, చెన్నకేశవులు, రామస్వామి, గడ్డం శ్రీను, పాల్గొన్నారు.

సామూహిక సెలవు మంజూరు చేయాలి

కల్వకుర్తి: సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవు మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ సీపీఎస్ ఉద్యోగులు శనివారం ఎంపీడీఓ విశ్వానాథంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు లింగం, పాండు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటిన టీఎస్‌సీపీఎస్ ఈపీ ఆధ్వర్యంలో సామూహిక సెలవును కోరుతూ శనివారం ఎంఈఓ శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వంగూరు మండల అధ్యక్షుడు రాజేందర్, నాగరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పత్తిపంట పరిశీలన

వెల్దండ: చారగొండ మండలంలోని పలు గ్రామాల శివారులో సాగు చేసిన పత్తి పంటలను ఏఓ చిన్నహుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి

కల్వకుర్తిరూరల్: హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ రామేశ్వరమ్మ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎల్లికల్, ఎల్లికల్ తండాలో ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విశ్వనాథం, వైస్ ఎంపీపీ పర్వతాలుగౌడ్, సర్పంచ్ రామస్వామి, ఏపీఓ శివశంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: మండలంలోని తుమ్మలపల్లిలో శనివారం ఎంపీపీ భాగ్యలక్ష్మి నుంచి స్టేజీ వరకు ఉన్న మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భీముడునాయక్, పీఏసీఎస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ అంజయ్య, ఎంపీడీఓ జయసుధ, తహసీల్దార్ సుశీల్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే కోనాపూర్‌లో శనివారం ఎస్‌ఐ వీరబాబు ఆధ్వర్యంలో పోలీసులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పరశురాములు పాల్గొన్నారు.



వంగూరు: మొక్క నాటుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

పల్గుతండాలో..

వెల్దండ: మండలంలోని పల్గుతండాలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములుయాదవ్, తహసీ సైదులు, డీఈఈ దుర్గాప్రసాద్, ఏపీఓ లక్ష్మయ్య, ఏఈ చంద్రశేఖర్ ఉన్నారు.

పొదుపుసంఘాల బలోపేతానికి కృషి

వంగూరు: పొదుపు సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఏపీఎం చంద్రయ్య అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని రంగాపూర్‌లో గ్రామసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసంఘం సమావేశం నిర్వహించుకోవడంతో సకాలంలో రుణాలు చెల్లించాల.ని తద్వారా గ్రామ, మండల సమాఖ్యలు కూడా బలోపేతం అవుతాయన్నారు. అన్ని గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న ఏపీఎం చంద్రయ్య

లోకల్ వాయిస్

ఎస్టీ కార్పొరేషన్ రుణాలు అందించాలి



ఊర్కొండ: గత కొద్ది కాలంగా ప్రభుత్వం ఎస్టీలకు ఎలాంటి రుణాలు, సౌకర్యాలు అందించడం లేదు. ప్రభుత్వం ఎస్టీలపై చిన్న చూపు చూస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్టీలకు రుణాలను అందించాలి.

– గోపినాయక్, కాల్యతండా, ఊర్కొండ మండలం

ఉపాధి కూలి అందించాలి



ఊర్కొండ: గత నాలుగు నెలలుగా ఉపాధి కూలి అందించడం లేదు. రోజూ కూలి అందితేనే ఇల్లు గడిచే పరిస్థితి. అసలే కరువు కాలంలో నాలుగు డబ్బులు వస్తాయని ఉపాధి పనికి వెళితే నాలుగు నెలల నుంచి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– లక్ష్మమ్మ, ఊర్కొండ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



కల్వకుర్తిలో..

పార్థసారధి : అర్జున్‌రెడ్డి
అశోక : వీఐపీ–2
నేషనల్ : జయ జానకి నాయక

విద్యార్థులకు ప్లేట్ల అందజేత

కల్వకుర్తిరూరల్: మండలంలోని వేపూర్ పాఠశాలలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొండూరి గోవర్ధన్ తండ్రి కొండూరు లింగయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు శనివారం ప్లేట్లు, గ్లాస్‌లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌రావు, కృష్ణయ్య, పోల విజయ్‌కుమార్, బన్నె శ్రీదర్ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కల్వకుర్తి: వినాయక చవితి, బక్రీద్ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ రమాకాంతారావు సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో శాంతి సంఘం సభ్యులు సీఐలు మల్లికార్జున్‌రెడ్డి, గిరికుమార్ కల్కోట, ఎస్ఐలు జలంధర్‌రెడ్డి, బాలకృష్ణ, రవి, ముత్యాల రాంమూర్తి, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

వినాయక చవితి, బక్రీద్ పర్వదినాలను పురస్కరించుకుని పట్టణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చేసేందుకు శుక్రవారం వినాయక చవితి రోజు సిఐ మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు జలంధర్‌రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.



కల్వకుర్తిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

Zone Guide

రేపు మండల సర్వసభ్య సమావేశం

వంగూరు: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయసుధ తెలిపారు. ఎంపీపీ భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, అన్నిప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

వంగూరు: కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న బోధన సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు చిన్నయ్య, శ్రీనివాసులు తెలిపారు. ఇందుకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు.

కల్వకుర్తిలో ధర్నా

వెల్దండ: కల్వకుర్తిలో ఈనెల 28న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ అశోక్ కోరారు. శనివారం ఆయన అఖిల పక్ష నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా నల్గొండకు నీరు తరలించే యత్నాన్ని అడ్డుకోవాలన్నారు. సమావేశంలో బాల్‌రాం, వెంకటయ్య, సాయిలు, వెంకట్‌రెడ్డ, వెంకటయ్య, శ్రీధర్ తదితరులు ఉన్నారు.







కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్: వేపూర్‌లో పూజలు అందుకుంటున్న విఘ్నేశ్వరుడు, వాసవీ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు, శక్తి వీర్ హనుమాన్ సంఘం ఆధ్వర్యంలో..

- కొలువుదీరిన ఘననాథులు
- భక్తుల ప్రత్యేక పూజలు

వేడుకగా వినాయక చవితి

కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్/వెల్దండ/వంగూరు: నియోజకవర్గంతో పాటు కల్వకుర్తి పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల్లో ఆది దేవుడైన వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. చవితిని పురస్కరించుకుని వినాయక వ్రతాలు, నోములు ఆచరించడంతో పాటు మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. కుడుములు, ఉండ్రాళ్లను స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. ఇదిలా ఉండగా ప్రతి వీధిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి అందంగా ముస్తాబు చేశారు. కల్వకుర్తి పట్టణం, మండలంలో కలిపి దాదాపు 600లకు పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం, రాత్రి వేళల్లో గణనాథుడికి పూజలు నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలో 5, 6 బారీ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అలాగే ఆయా మండలాల్లో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.



వెల్దండ: చారకొండలో..



వెల్దండ: కొట్రలో..



వంగూరు: గెల్వలాంబమాత ఆలయంలో..

ఇంటర్వ్యూ



అభివృద్ధికి కృషి

బాసునాయక్, ఎంఈఓ, ఊర్కొండ

(అంశం : ప్రభుత్వ పాఠశాలలు)



ఊర్కొండ: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ ఎంఈఓ బాసునాయక్ తెలిపారు. శనివారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూల్య పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు: ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తున్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తుల పంపిణీ, మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందిస్తున్నాం.

ప్రశ్న: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా.?

జవాబు: ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికంటే ముందుగా హాజరు కావాలి. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: బడిబయటి పిల్లల కోసం చర్యలు తీసుకుంటున్నారా.?

జవాబు: ఏప్రిల్‌లో బడిబాటలో భాగంగా బయట ఉన్న పిలలను పాఠశాలల్లో చేర్పించాం. ఇంకా ఎవరైనా ఉంటే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడిలో చేర్పిస్తాం.

ప్రశ్న: ఉపాధ్యాయుల కొరత ఉందా.?

జవాబు: విద్యా వలంటీర్ల నియామకంతో ఉపాధ్యాయుల కొరతను అధిగమించాం.

ప్రశ్న: పుస్తకాలు, దుస్తులు అందజేశారా.?

జవాబు:అన్ని పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు అందజేశాం.

గెల్వలాంబమాత ఆలయంలో హుండీ లెక్కింపు

వంగూరు: మండల కేంద్రంలో కొలువుదీరిన గెల్వలాంబమాత ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కించారు. ఈనెల 12నుంచి 16వరకు జరిగిన ఉత్సవాలకు సంబంధించి రూ.3లక్షలు దేవస్థానానికి ఆదాయం వచ్చినట్లు కమిటీ చైర్మన్ నరేందర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ గణేష్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కల్వకుర్తిరూరల్: పట్టణంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తికి చెందిన తిరుపతయ్య లూనాపై వెళుతుండగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహం సమీపంలో ఎదురుగా వచ్చిన టాటా ఏసీ వాహనం ఢీకొట్టింది. దాంతో తిరుపతయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108లో కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. టాటా ఏసీ డ్రైవర్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కొట్రలో ముదిరాజ్ గ్రామ కమిటీ ఎన్నిక

వెల్దండ: మండలంలోని కొట్రలో శనివారం ముదిరాజ్ గ్రామ, యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌ముదిరాజ్, గొడుగు చెన్నయ్యముదిరాజ్, నర్సింహ పాల్గొన్నారు.

దాతల ఔదార్యం

కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్ర గ్రామంలో పలువురు దాతలు తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామంలో శ్మశాన వాటికకు స్థలం లేక దహన సంస్కారాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గమనించిన గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, సాయిరెడ్డి, బాల్‌రెడ్డిలు ఒక ఎకరా స్థలాన్ని శ్మశాన వాటిక కోసం దానంగా ఇచ్చారు. వీరికి తోడుగా అదే గ్రామానికి చెందిన డాక్టర్ దామోదర్‌రెడ్డి ముందు కొచ్చారు. ఇటీవలేల మృతి చెందిన ఆయన భార్య ఉల్పాల సుధారాణి జ్ఞాపకార్థం ఎకరా శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మించడంతో పాటు దహన సంస్కారాలకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. దాంతో శనివారం కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూయుజే జిల్లా కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి, హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షులు సాయిరెడ్డి, సుధాకర్ రెడ్డి, కాటన్‌మిల్లు మాజీ అధ్యక్షుడు పార్థసారధిరెడ్డి, వార్డు సభ్యులు రాజశేఖర్, వెంకటయ్య, కృష్ణయ్య, కొండల్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఓను ఉపసంహరించుకోవాలి

వెల్దండ: పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి నల్గొండకు నీళ్లను తరలించడానికి ప్రభుత్వం తీసిన జీఓను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తీవ్రమైన కరువుతో కొట్టుమిట్టాడుతున్న పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రాజెక్టును ఏర్పాటు చేసిందన్నారు. నల్గొండ జిల్లా నాయకుల కుట్రతో పాలమూరు నీళ్ల దోచుకెళ్లాడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. దీంతో ప్రభుత్వం జీఓ తీసి నార్లాపూర్ ప్రాజెక్టు ద్వారా నీళ్ల తరలింపునకు తెచ్చిన ఆ జీఓను ఉపసంహరించుకోవాలన్నారు. అనంతరం డీటీ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమోన్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి, నారాయణ, తిరుపతిరెడ్డి, హమీద్, కృష్ణయ్య, శ్రీనివాస్‌యాదవ్, పుల్లయ్య పాల్గొన్నారు.

సాక్షి Weekend 8,9
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

గణేష్‌తో ఓ సెల్ఫీ

పర్యావరణ పరిరక్షణ కోసం 'సాక్షి' చేసిన ప్రయత్నానికి విశేష స్పందన లభించింది. 'మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. సెల్ఫీ తీసి పంపించండి' అంటూ ఇచ్చిన పిలుపునకు పలువురు స్పందించారు. ప్రతిష్ఠించిన విగ్రహం వద్ద తీసిన సెల్ఫీని పంపిస్తే పత్రికలో ప్రచురిస్తామని ప్రకటించగా... నాలుగు జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో ఫొటోలు అందాయి. అలా వచ్చిన ఫొటోల నుంచి ఎంపిక చేసిన ఫొటోలను ఇక్కడ ఇస్తున్నాం..


బాలస్వామి, మరికల్


రాఘవేందర్, పాతబజార్, వనపర్తి




పూర్ణవిక, హైమావతి, జడ్చర్ల


లక్ష్మీకాంత్, నారాయణపేట


జైహనుమాన్ యూత్, శేర్పల్లి


టి.రాఘవేంద్ర, కొత్తపల్లి, గద్వాల


సింగరాజు శ్రీను, అవురాసిపల్లి, నాగర్‌కర్నూల్


జయప్రకాశ్, సాగరకాలనీ ఎనుగొండ, మహబూబ్‌నగర్


శ్రీరామయూత్, రాంనగర్ కాలనీ, నాగర్‌కర్నూల్




శ్రీనివాస్, రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్


మేఘనా బ్రాహ్మణవాడి, మహబూబ్‌నగర్, గీత, నారాయణపేట


జి.మౌనిక, బ్రహ్మంగారి వీధి, వనపర్తి



ఎం.హరీష్, గంజిపేట, గద్వాల


కాళికమాత దేవాలయం, మాగనూర్


భగత్‌సింగ్ యూత్, నారాయణపేట


టి.రవిశంకర్, భీంనగర్, గద్వాల


ప్రతిభ, నవాబ్‌పేట


శ్రవణ్, బీకేరెడ్డి కాలనీ, మహబూబ్‌నగర్


బాలాజీనగర్ కాలనీ, మహబూబ్‌నగర్